RNI: TELTEL 02103

గ్రామ
# దండోరా
అక్షరం నా ఆయుధం
తెలుగు దినపత్రిక

14-3-2023 మంగళవారం

KN CREATIONS & PUBLICATIONS

సంపుటి : 1 సంచిక : 43 వేల : 3



టీమిండియా- ఆస్ట్రేలియా జట్ల మధ్య అహ్మదాబాద్ టెస్టు డ్రాగా ముగిసింది. ఫలితంగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ-2023 భారత్ సొంతమైంది. స్వదేశంలో రోహిత్ సేన 2-1తో సిరీస్‌ను కైవసం చేసుకుంది.



ఈ సెలబ్రిటీల పెంపుడు కుక్కల్ని చూశారా?







తెలుగోడి సత్తా చాటిన

# ఆస్కా...ఆర్ ఆర్ ఆర్

(అత్యున్నత ఆస్కార్ పురస్కారంతో
భారతీయ చలనచిత్ర చరిత్రను తిరగరాసిన నాటు నాటు పాట)

95వ ఆస్కార్ అవార్డుల ప్రధానోత్సవంలో భారత్‌ను వరించిన రెండు పురస్కారాలు

ఉత్తమ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో నాటు నాటు పాటకు...

ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్ ఫిలిం విభాగం నుంచి ది ఎలిఫెంట్ విష్పరర్స్‌కు అవార్డులు

ఆర్ఆర్ఆర్ టీమ్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేసిన మోడీ, కేసీఆర్, జగన్

8లో

ఎమ్మెల్యే అనుచరుడి కబ్జా

# భాగోతం



భూకబ్జాలో దూసుకుపోతున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అనుచరుడు

పదెకరాల ప్రభుత్వ భూమిని అమ్మి సొమ్ము చేసుకున్న వైనం

రెవెన్యూ అధికారులకు భారీగా ముడుపుల చెల్లింపు

గాజులరామారం సర్వే నంబర్ 342/1 లో రెచ్చిపోతున్న సాయిబాబా

ఎమ్మార్వో సంజీవరావు సహకారంతోనే భారీ కుంబకోణానికి తెరలేపిన వైనం

రెవెన్యూ ఇన్స్పెక్టర్ పరమేశ్ రెడ్డి గురించి వేరేగా చెప్పనక్కర్లేదు

ఒక్కో ప్లాట్ కు మూడు లక్షలు దండుకుంటున్నట్టు ఆరోపణలు

వీడియో ముఖంగా బట్టబయలు చేసిన బీఆర్ఎస్ నాయకుడు ఎక్కే ఆబీద్

ఎమ్మార్వో డ్రైవరు అకౌంటు లో సాయిబాబా పదహారు లక్షలు జమచేసినట్టు ఆరోపణలు

ఎమ్మెల్యే, ఎమ్మార్వో.. ఓ కబ్జాదారుడు

ఈ కాంబినేషన్ బాగుందంటూ సెటైర్లు వేసుకుంటున్న ప్రజలు

జిల్లా కలెక్టర్ పర్యటనకు విలువలేదా..?

జిల్లా కలెక్టర్, ఆర్డీవో పర్యటనలతో ఉత్తుత్తి కూల్చివేతలు చేస్తున్న రెవెన్యూ అధికారులు

డమ్మీ రూముల కూల్చివేతలతో రిపోర్ట్ లు ఫైల్ చేస్తున్న తహశీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు

ఎమ్మెల్యే అనుచరుడనే.. కాలాయాపన చేస్తున్నారా?

3లో



## ఎమ్మెల్యే కేపీ వివేకానందతో భూకబ్జాదారుడు సాయిబాబ

కుత్బుల్లాపూర్ నియోకవర్గం, గాజులరామారం డివిజన్లోని ప్రభుత్వ భూములు అమ్మి సొమ్ము చేసుకుంటూ స్థానిక ఎమ్మెల్యే అనుచరులు లక్షలు, కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్నారు. లాల్ సాహబ్ గూడ పరిధిలోని సర్వే నంబర్ 342, 342/1 లోని పదెకరాల ప్రభుత్వ భూమిని కాజేసి, అందులో అరవై గజాల చొప్పున ప్లాట్ లు చేసి, ఒక్కో ప్లాట్ ను పది లక్షల నుండి పద్దెనిమిది లక్షల వరకు అమ్ముకుంటూ దండుకుంటున్నాడు ఇక్కడి మాస్టర్ మైండ్ లాండ్ గ్రాబర్ మద్దెల సాయిబాబ. పదెకరాల ప్రభుత్వ భూమిని ప్లాట్ లుగా మార్చి ఇప్పటికే మూడు వందల ఇండ్లను అక్రమంగా నిర్మించారు ఇక్కడి కబ్జాకోరులు. అయినా కూడా వీరిపై చర్యలు మాత్రం శూన్యంగానే కనిపిస్తున్నాయి. ఎవరైనా ఫిర్యాదులు చేస్తే ఈ మాస్టర్ మైండ్ ల్యాండ్ గ్రాబ్బర్ ఎప్పటికప్పుడు డమ్మీ రూములను నిర్మించి కూల్చివేతలకు వచ్చిన రెవెన్యూ అధికారులకు వాటిని చూపిస్తాడు. దీంతో ఫోటో షూట్ ల కోసం ఎదురుచూస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ పరమేశ్ రెడ్డి, తహశీల్దార్ సంజీవ రావు వాటిని కూల్చివేసి షూటింగు పూర్తి చేసుకుని అక్కడనుండి వెళ్లిపోతారు. ఇదంతా కూడా ఓ పథకం ప్రకారం జరుగుతుంది. దీని వెనుక ఎవరున్నారు, ఇంత జరుగుతున్నా ఎమ్మెల్యే వివేక్ మొద్దు నిద్రలో ఎందుకున్నాడు అనే అంశాలతో 'గ్రామ దండోరా' ప్రత్యేక కథనం మీ ముందుకు..

ఇక మరింత జోరుగా

# ప్రజల్లోకి బిఆర్ఎస్


మరోమారు విజయమే లక్ష్యంగా వ్యూహం

నిరంతరంగా ప్రజలతో మమేకం అయ్యేలా కార్యక్రమాలు

33 జిల్లాలకు ఇన్‌ఛార్జ్‌లను నియమించిన కెటిఆర్

హైదరాబాద్: తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బిఆర్ఎస్ తన వ్యూహాలకు పదునుపెడుతున్నది. మరోమారు విజయమే లక్ష్యంగా పావులు కదుపుతున్నది. ప్రజాక్షేత్రంలోకి వెళుతూ ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నది. టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్‌గా మార్చి జాతీయ రాజకీయాల్లోకి వచ్చిన కేసీఆర్.. తెలంగాణలో మూడోసారి అధికారంలోకి రావటం ద్వారా ఘనమైన ఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్నారు. అందులో భాగంగా పార్టీ కార్యకర్తలు, ముఖ్యనాయకులు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నారు. ఆదివారం జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ప్రత్యేకంగా టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీఆర్.. పార్టీని మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లేలా అందరం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ప్రతి పది గ్రామాలను ఒక యూనిట్‌గా తీసుకొని.. పట్టణాల్లోని డివిజన్లను కలుపుకొని పార్టీ సభ్యులతో ఎమ్మెల్యేలు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలన్నారు. ఈ మేరకు.. భారత రాష్ట్ర సమితి విస్తృతంగా చేపడుతున్న పార్టీ కార్యక్రమాలను

మిగతా 2లో





# దశ..దిశ లేని పయనం!!

ఎటు మళ్లుతుందో ఈ 'పవనం' ?

(జనసేన చుట్టూ తిరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు)

మార్చి 14న పదవ జనసేన ఆవిర్భవ సభ

పదేళ్లుగా రాజకీయాలలోనే ఉన్నా...జనసేనానికి రాని పరిపక్వత

తెలుగుదేశం పార్టీకి జనసేన దగ్గరయిందని సంకేతాలు

ఒంటరిగా పోటీ చేయాలని అధికార పార్టీ సవాళ్లు

బీజేపీతో మైత్రీ బంధానికి బీటలు...

2లో

తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన ఎమ్మెల్సీ

# ఎన్నికల పోలింగ్

తెలుగు రాష్ట్రాల్లో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్

చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్

2లో

ఈ నెల 16న ఓట్ల లెక్కింపు



# ఇక మరింత జోరుగా ప్రజల్లోకి బిఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి

సమన్వయం చేసేందుకు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. పార్టీ శ్రేణులు అందర్నీ ఏకం చేసేలా విస్తృతంగా చేపట్టనున్న ఆత్మీయ సమ్మేళనాలు, అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు, పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు, నియోజకవర్గ ప్రతినిధుల సభ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం కార్యక్రమాలను రానున్న మూడు నాలుగు నెలలపాటు పార్టీ విస్తృతంగా చేపట్టేందుకు నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమాలను అమలు చేసేందుకు ప్రత్యేకంగా పార్టీ తరఫున జిల్లాలకు ఇంఛార్జ్‌లను నియమించారు. ఈ ఇన్‌ఛార్జులు జిల్లా అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యేలతో ఆయా కార్యక్రమాల అమలును సమన్వయం చేస్తారని వెల్లడించారు. పార్టీ నియమించిన ఇంఛార్జ్ నేతలు.. ఆయా జిల్లాల మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో వెంటనే సమావేశమై పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన ప్రణాళిక వాటి అమలుపై చర్చించాలని కేటీఆర్ సూచించారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 33 జిల్లాలకు ప్రత్యేక బృందాలను ప్రకటించారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను ఈ ప్రత్యేక బృందాలు సమన్వయం చేయనున్నాయి. స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలతో ప్రత్యేక బృందాలు సమావేశం కానున్నాయి. సమావేశాలు, ప్రణాళికల అమలుపై వారితో చర్చించాలని ప్రత్యేక బృందాలను కేటీఆర్ ఆదేశించారు. ఇందులో భాగంగా విస్తృతంగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని ఆదేశించారు. 33 జిల్లాల ప్రత్యేక బృందాల వివరాలు..ఇలా ఉన్నాయి. హైదరాబాద్- సీనియర్ నాయకుడు డా. దాసోజు శ్రావణ్, మేడ్చల్ మల్కాజ్‌గిరి- ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, వికారాబాద్ -ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సంగారెడ్డి - ఎమ్మెల్సీ ఎల్. రమణ, వనపర్తి, జోగులాంబ గద్వాల ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవీందర్ రావు, నాగర్ కర్నూల్ - ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మహబూబ్ నగర్, నారాయణపేట - ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి,సిద్ధిపేట -పార్టీ జనరల్ సెక్రటరీ బోడకుంట్ల వెంకటేశ్వర్లు, రంగారెడ్డి - ఎమ్మెల్సీ వెంకట్ రామ్ రెడ్డి, మెదక్ - ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం, నల్లగొండ- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి యాదాద్రి భువనగిరి - ఎమ్మెల్సీ డా. యాదవ రెడ్డి, సూర్యాపేట - కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల - ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జగిత్యాల పార్టీ సెక్రటరీ కోలేటి దామోదర్ పెద్దపల్లి - కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, భూపాలపల్లి, ములుగు - మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, హనుమకొండ, వరంగల్ ప్రభుత్వ విప్ ఎమ్. ఎస్ ప్రభాకర్, జనగామ - ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మహబూబాబాద్-మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, నిర్మల్, ఆదిలాబాద్ - ఎమ్మెల్సీ వి. గంగాధర్ గౌడ్, మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్ -మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్, కామారెడ్డి - ఎమ్మెల్సీ దండే విఠల్, నిజామాబాద్ -ఎమ్మెల్సీ బండ ప్రకాష్,ఖమ్మం -ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, బద్రాద్రి కొత్తగూడెం - ఎమ్మెల్సీ భానుప్రసాద్‌లను నియమించారు. వీరంతా జిల్లా నేతలను సమన్వయం చేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళతారు.



## ప్రశాంతంగా పరీక్షలు రాయండి

**హైదరాబాద్:** ఇంటర్మీడియట్ విద్యార్థులు ఒత్తిడి, భయాందోళనలకు లోను కాకుండా పరీక్షలకు హాజరై విజయం సాధించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా చూడాల్సిన బాధ్యత ఆయా యాజమాన్యాలతో పాటు అధ్యాపకులకు, తల్లిదండ్రులకు ఉందన్నారు. పరీక్షలపై విద్యార్థులకు ఉన్న సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసి వారిలో మనోధైర్యాన్ని నింపాలని కోరారు. ÷ూష్ట్రంలో మార్చి 15 నుంచి నిర్వహించనున్న ఇంటర్మీడీయట్ పరీక్షలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బంది ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. జిల్లా స్థాయి కమిటీ చైర్మన్లుగా కలెక్టర్లు బాధ్యతతో వ్యవహరించి పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా చూడాలని సూచించారు. ÷ూష్ట్రవ్యాప్తంగా 1,473 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని ఈ పరీక్షలకు 9 లక్షల 47 వేల 699 మంది విద్యార్థులు హాజరవబోతున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని కోరారు. పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలతో పాటు విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు, తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్దకు విద్యార్థులు సకాలంలో చేరేందుకు వీలుగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ సమయంలో తలెత్తే సమస్యలకు సత్వర పరిష్కారం లభించే విధంగా ప్రత్యేకంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తూ ఎప్పటికప్పుడు వాటిని మానిటరింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షలు సమర్థవంతమైన రీతిలో, పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. హాల్‌టికెట్లను డౌన్?లోడ్ చేసుకునే అవకాశం విద్యార్థులకు కల్పించామని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థుల్లోని ఒత్తిడిని తగ్గించడానికి కౌన్సిలర్ల ద్వారా వారికి మోటివేషన్ ఇప్పించి పరీక్షలకు పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రభుత్వ కార్యదర్శి వాకాటి కరుణ, ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ నవీన్ మిట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పూర్తయింది. తెలుగు రాష్ట్రాల్లో సోమవారం నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఇవాళ ఉదయం 8 గంటల ఉంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. ఏపీలో 3 పట్టభద్రుల స్థానాలు, 2 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలు, 4 స్థానిక సంస్థల స్థానాలకు ఎన్నికలు జరగ్గా.... తెలంగాణలో ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిపారు. చెదరుమదురు ఘటనలు మినహా ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. ఎమ్మెల్సీ ఓట్లను ఈ నెల 16న లెక్కించనున్నారు. కడప-అనంతపురం-కర్నూలు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సాయంత్రం 4 గంటల వరకు 60.88 శాతం పోలింగ్ నమోదైంది. కడప-అనంతపురం-కర్నూలు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సాయంత్రం 4 గంటల వరకు 85.24 శాతం పోలింగ్ నమోదైంది.

తెలంగాణకు సంబంధించి హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్ నగర్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ జరిగింది. ఏపీకి సంబంధించి తొమ్మిది ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నిక జరిగింది. ఇందులో మూడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు, రెండు టీచర్ ఎమ్మెల్సీ స్థానాలు, నాలుగు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాలు ఉన్నాయి. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్‌లలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. తెలంగాణకు సంబంధించి హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్ నగర్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ జరిగింది. ఏపీకి సంబంధించి తొమ్మిది ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నిక జరిగింది.

ఇందులో మూడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు, రెండు టీచర్ ఎమ్మెల్సీ స్థానాలు, నాలుగు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాలు ఉన్నాయి. ఏపీలో 9 ఎమ్మెల్సీ స్థానాలకుగాను 10,59,420 మంది ఓటర్లున్నారు. పోలింగ్ కోసం 1,538 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో సమస్యాత్మకమైన కేంద్రాల్లో మరింత బందోబస్తు, వీడియో రికార్డింగ్ వంటివి ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికల సందర్భంగా ఏపీలో అనేక చోట్ల ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. తిరుపతి, పార్వతీపురం, తాడిపత్రి, ప్రకాశం జిల్లా సహా పలు చోట్ల టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య ఘర్షణ తలెత్తింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నిక కొనసాగింది. సాయంత్రం నాలుగు గంటల లోపు క్యూలైన్లలో నిలుచున్న వారికి తర్వాత కూడా ఓటు వేసే అవకాశం కల్పించారు. తెలంగాణకు సంబంధించి దాదాపు 90 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఎన్నిక ముగిసిన దృష్ట్యా బ్యాలెట్ బాక్సులను హైదరాబాద్, సరూర్ నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో భద్ర పరుస్తారు. మార్చి 16న ఉదయం ఎనిమిది గంటల నుంచి ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. సాయంత్రానికల్లా ఫలితాలు వెలువడుతాయి.

# టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు

## 9మందిని అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్:** టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో ఇప్పటివరకు తొమ్మిది మందిని అరెస్టు చేశామని డీసీపీ స్పష్టం చేశారు. ఈ ఘటనలో ప్రధాన నిందితుడు టీఎస్పీఎస్సీ ఉద్యోగి ప్రవీణ్ అని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్ అనే వ్యక్తి కలిసి ఈ పని చేశారని తేల్చారు. పాస్ వర్డ్ హ్యాక్ చేసి ఎగ్జామ్ పేపర్స్ ను డౌన్ లోడ్ చేశారన్నారు. వీరితో పాటు ఇటీవలే టీఎస్పీఎస్సీ పరీక్ష రాసి ఎంపికైన రేణుక అనే గురుకుల్ టీచర్ కూడా ఉన్నారని చెప్పారు. డౌన్ లోడ్ చేసిన పేపర్స్ ను రేణుక ఇంటికి తీసుకెళ్లిందని, ఆ తర్వాత అభ్యర్థులైన గోపాల్ నాయక్, శ్రీను నాయక్ లకు వాట్సాప్ లో వాటిని సెండ్ చేసిందని పోలీసులు తెలిపారు. రేణుక భర్త కూడా డీఆర్డీఏలో టెక్నికల్ విభాగంలోనే పని చేస్తాడని కూడా చెప్పారు. మార్చి 5న అసిస్టెంట్ ఇంజనీర్స్ ఎగ్జామ్ ఉండగా.. పరీక్షకు రెండు రోజుల ముందే పేపర్స్ ను లీక్ చేశారని పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో ఇంకా ఏమేం పేపర్లు లీక్ అయ్యాయో ఇప్పుడే ఏం చెప్పలేమని, ఫోరెన్సిక్ రిపోర్టు తర్వాతే అది తెలుస్తుందన్నారు. అసలు వీరంతా కలిసి ఈ పని ఎందుకు చేశారన్న విషయం ఇంకా తెలియదని చెప్పారు. గతంలో వీరు ఇంకా ఏమైనా అవకవతలు చేశారా అన్న కోణంలోనూ విచారణ చేస్తున్నామని పోలీసులు స్పష్టం చేశారు. ఇదిలావుంటే టీఎస్ పీఎస్ సీ పేపర్ లీక్ లో కీలక మలుపు చోటుచేసుకుంది. ఇప్పటికే పలు పరీక్షల పేపర్లు లీక్ కాగా.. మార్చి 5న జరిగిన అసిస్టెంట్ ఇంజినీర్ ఎగ్జామ్ పేపర్ కూడా లీక్ అయినట్లు పోలీసులు గుర్తించారు. ఎగ్జామ్ కు రెండు రోజుల ముందే పేపర్ లీక్ అయినట్లు గుర్తించారు. దీంతో ఈ పరీక్షను కూడా రద్దు చేసే యోచనలో టీఎస్ పీఎస్సీ ఉంది. 837 పోస్టులకు ఎగ్జామ్ జరిగింది. 68 వేల 257 మంది ఈ ఎగ్జామ్ రాశారు. మార్చి 5న జరిగిన అసిస్టెంట్ ఇంజనీర్ ఎగ్జామ్ పేపర్ లీక్ అయ్యిందంటూ తమకు మార్చి 11 టీఎస్ పీఎస్ సీ నుంచి తమకు ఫిర్యాదు వచ్చిందని పోలీసులు తెలిపారు. ప్రవీణ్ తో పాటు రాజశేఖర్ అనే వ్యక్తి పేపర్ లీక్ చేసినట్లు చెప్పారు. పాస్ వర్డ్స్ హ్యాక్ చేసి పేపర్లు డౌన్ లోడ్ చేసినట్లు వెల్లడించారు పోలీసులు.

# దశ..దిశ లేని పయనం!!

**అమరావతి:** జనసేన పార్టీ స్థాపించి పదేళ్లవుతున్న సందర్భంగా మచిలీపట్నంలో ఆవిర్భావ సభను నిర్వహించాలని పవన్ కల్యాణ్ నిర్ణయంచారు. 14వ తేదీన సభ జరుగుతుంది. అంతకు రెండు రోజుల ముందే పవన్ కల్యాణ్ అమరావతి చేరుకుంటారు. పార్టీ నేతలతో విస్తృతంగా మంతనాలు జరుపుతారు. ఎన్నికల ఏడాదిలో నిర్వహించబోతున్న ఆవిర్భావ సభ లో ప్రకటించాల్సిన నిర్ణయాలు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. రాజకీయంగా ఎలాంటి అడుగులు వేయాలన్నదానిపై పార్టీ నేతల అభిప్రాయాలను తెలుసుకుంటారు. ఏ నిర్ణయం తీసుకున్నది ప్లీనరీలో ప్రకటిస్తారా లేదా అన్నది మాత్రం సస్పెన్స్ గా మారింది.

**పొత్తుపై టీడీపీ ఆసక్తి**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ప్రస్తుతం జనసేన చుట్టూ తిరుగుతున్నాయి. డిసైడింగ్ ఫ్యాక్టర్ ఆ పార్టీనేనని ఎక్కువ మంది విశ్లేషిస్తున్నారు. జనసేన ఆ పార్టీతో జత కడితే ఆ పార్టీకి ఎక్కువ అడ్వాంటేజ్ వస్తుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ తీసుకోబోయే నిర్ణయం కీలకం కానుంది. ఇప్పటికీ జనసేన పార్టీ అధికారికంగా బీజేపీతో పొత్తులో ఉంది. పవన్ కల్యాణ్ మాత్రమే కాదు.. బీజేపీ నేతలూ అదే చెబుతున్నారు. కొండగట్టులో ఈ విషాయన్ని పవన్ ప్రకటించారు. ఏపీ బీజేపీ నేతలు ప్రతీ రోజూ ఈ విషయాన్ని చెబుతూంటారు. వచ్చే ఎన్నికల్లో తాము కలిసి పోటీ చేస్తామని అధికారంలోకి రాబోతున్నామని చెబుతున్నారు. కానీ ఈ రెండు పార్టీలు అంటీ ముట్టనట్లుగా ఉంటున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు పోటీ చేయడం లేదు. బీజేపీ అభ్యర్థులు రంగంలో ఉన్నారు. మద్దతు కోసం ఏ స్థాయిలోనూ జనసేనతో బీజేపీ సంప్రదింపులు జరపలేదు. దీంతో పొత్తు పై పై ప్రకటనలకే ఉందని.. వాస్తవంగా లేదన్న అంచనాలు వినపిస్తున్నాయి.

**పొత్తులపై నో క్లారిటీ:**

గత ఆవిర్భావ సభ నుంచి పవన్ కల్యాణ్ ఓట్లు చీలనివ్వబోమని ప్రతిజ్ఞ చేస్తున్నారు. ఓట్లు చీలనివ్వబోమంటే.. చేయాల్సింది టీడీపీతో పొత్తే అని చెప్పడానికి రాజకీయ పరిజ్ఞానం అవసరం లేదు. అయితే ఆ విషయాన్ని పవన్ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. రాజకీయాల్లో పొత్తులు అనేది అంత తేలికగా పరిష్కారమయ్యే ప్రక్రియ కాదు. రాజకీయ పార్టీలు తామే కీలకం అనుకుంటే... తమ డిమాండ్లను నెరవేర్చుకోవడానికి పూర్తి స్థాయిలో బెట్టు చేస్తాయి. ఇప్పుడు జనసేనానికి ఆ చాన్స్ వచ్చిందని జనసైనికులు నమ్ముతున్నారు. జనసేన చీఫ్ ఏమనుకుంటున్నారో మా వ్యూహం మాకుందని చెబుతున్నారు. కానీ పొత్తులపై మాత్రం ఇంకా ఎలాంటి ప్రకటనలూ చేయడం లేదు.

**ఒంటరిగా పోటీచేయమంటూ వైసీపీ సవాల్**

మరో వైపు అధికార పార్టీ ... ఒంటరిగా పోటీ చేయాలని జనసేన పార్టీకి సవాళ చేస్తోంది. అన్ని స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టలేరని ఎగతాళి చేస్తోంది. రాజకీయంగా ఇలా సవాళ్లు చేయడమే కాకుండా... తెర వెనుక నుంచి కూడా పవన్ కల్యాణ్ నిర్ణయాన్ని ప్రభావితం చేసేందుకు పదేపదే ప్రయత్నిస్తున్నారన్న ప్రచారమూ జరుగుతోంది. అయితే ఈ అంశంపై పవన్ కల్యాణ్ ఇంత వరకూ ఎప్పుడూ బయటపడలేదు. ప్లీనరీలో ఈ అంశంపై క్లారిటీ ఇస్తే జనసేన క్యాడర్‌కూ ఓ స్పష్టత వస్తుందన్న అంచనాలు ఉన్నాయి. అందుకే.. ప్లీనరీలో రాజకీయ వ్యూహాలపై పవన్ కల్యాణ్ కీలక ప్రకటన చేస్తారని ఆశగా ఎదురు చూస్తున్నారు.

**పదేళ్ల పార్టీ ప్రస్థానం**

జనసేన పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 14 మార్చ్ 2014 లో సినీ నటుడు పవన్ కళ్యాణ్ హైదరాబాద్ వేదికగా పార్టీని స్థాపించడం జరిగింది. "ప్రజాస్వామ్యంలో ప్రజలు బాగుపడాలంటే రాజకీయ జవాబుదారీతనం కావాలి" అనేది ఆ పార్టీ ప్రధాన సిద్ధాంతం.కులాలను కలిపేఆలోచనా విధానం, మతాల ప్రస్తావనలేని రాజకీయం, భాషలను గౌరవించేసంప్రదాయం, సంస్కృతులనుకాపాడే సమాజం, ప్రాంతీయతను విస్మరించనిజాతీయవాదం, అవినీతిపై రాజీలేని పోరాటం, పర్యావరణాన్ని పరిరక్షించేఅభివృద్ధి ప్రస్థానం జనసేన పార్టీ మరో ఏడు ప్రధాన సిద్ధాంతాలు. అయితే పార్టీ స్థాపించిన తొలినాళ్ళలో ఎన్నికలలో పోటీ చేయకుండా తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చి ఆ పార్టీ విజయానికి దోహదం చేశారు. అది పార్టీ చేసిన చారిత్రక తప్పిదాలలో మొదటిది. ఏ రాజకీయ పార్టీకైనా అధికారమే అంతిమ లక్ష్యం. అటువంటిది జనసేన పార్టీ స్థాపించి పదేళ్ళైనా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కూడా పోటీలో గెలవక పోవడం పార్టీకి పెద్ద మైనస్. ఇప్పటికీ ప్రత్యర్థులు ఇదే అంశం పై పవన్ కళ్యాణ్ న్నీ పత్రికా ముఖంగా ఏకిపారేస్తుంటారు. ఇక పార్టీ నిర్మాణం విషయం లో కూడా జనసేన పార్టీ బలహీనంగానే ఉందని చెప్పాలి.ఇప్పటికీ పార్టీ లో పూర్తిస్థాయి కమిటీలు ఏర్పాటు చేయకపోవడం పార్టీకి అతిపెద్ద మైనస్ గా ఉందనేది విశ్లేషకుల భావన. మరోవైపు, పార్టీ పొత్తుల వ్యవహారం గజిబిజి గందరగోళం గా ఉండటం జనసైనికులను కలవరపాటుకు గురిచేస్తుంది.అటు బీజేపీతో పొత్తు వీడలేక ఇటు టీడీపీతో కలిసి నడవలేక పవన్ సతమతమౌతున్నాడనేది కాదనలేని సత్యం. క్షేత్రస్థాయిలో జనసైనికులు టీడీపీతో పొత్తుకు మానసికంగా సిద్ధం అయిన పరిస్థితులు రాష్ట్రంలో కనిపిస్తుండగా కేంద్రంలోని కమలం పెద్దలు మాత్రం టీడీపీతో పొత్తుకు సుముఖంగా లేరనేది పొలిటికల్ సర్కిల్స్ లో జరుగుతున్న ప్రచారం. ఇప్పటికైతే బీజేపీ -జనసేన పొత్తు కొనసాగుతున్నా 0.5% ఓట్లుకూడా లేని బీజేపీ వల్ల జనసేన అధికారం చేజిక్కించుకోవడం కల్ల అనేది విశ్లేషకుల భావన. పదేళ్ళపాటు అధికారం లేకుండా ఓ ప్రాంతీయ రాజకీయపార్టీ మనుగడ సాధించడం ఎంతో కష్టసాధ్యం. కేవలం పవన్ కళ్యాణ్ పై ఉన్న అభిమానమే ఇప్పటికీ పార్టీ ని నడిపిస్తుందనేది వాస్తవం.

## మాజీమంత్రి విజయరామారావు కన్నుమూత

**హైదరాబాద్:** మాజీ సీబీఐ డైరెక్టర్, మాజీ మంత్రి కే విజయరామారావు మంగళవారం సాయంత్రం కన్నుమూశారు. సిబిఐ డైరెక్టర్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా పలు బాధ్యతలను ఆయన నిర్వహించారు. పివి ప్రధానిగా ఉన్న సమయంలో ఆయనను సిబై డైరెక్టర్‌గా నియమించారు. వరంగల్ జిల్లా ఏటూరు నాగారంలో జన్మించిన విజయరామారావు.. ఉన్నత పాఠశాల విద్యాభ్యాసం నెల్లూరు జిల్లా వెంకటగిరిలో జరిగింది. అటుపై ఉన్నత విద్యా కోర్సుల కోసం మద్రాస్‌కు వెళ్లి.. మద్రాస్ యూనివర్సిటీలో బీఏ ఆనర్స్ పూర్తి చేశారు. డిగ్రీ పూర్తి కాగానే 1958లో కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కాలేజీలో లెక్చరర్‌గా చేరారు. 1959 అక్టోబర్‌లో ఐపీఎస్ ట్రైనీగా శిక్షణ పూర్తి చేసుకుని చిత్తూరు ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. 1984లో నాటి అధికార తెలుగుదేశం పార్టీలో సంక్షోభం నాటికి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా పని చేశారు. తర్వాత సీబీఐ డైరెక్టర్‌గా పని చేశారు. సీబీఐ డైరెక్టర్‌గా ఉన్నప్పుడు హవాలా కుంభకోణం, బాబ్రీమసీదు విధ్వంసం, ఇస్రో గూఢచర్యం కేసు, ముంబై బాంబు పేలుళ్లు తదితర కేసులు దర్యాప్తు చేశారు. అధికార వికేంద్రీకరణను ఎక్కువగా నమ్మిన వ్యక్తి. టీడీపీ అధినేత చంద్రబాబు స్ఫూర్తితో 1999 ఎన్నికల నాటికి టీడీపీలో చేరారు. ఆ ఎన్నికల్లో అప్పటి సీఎల్పీ నేత పీ జనార్ధన రెడ్డిపై ఖైరతాబాద్ స్థానం నుంచి గెలుపొందారు. అలా ఎమ్మెల్యేగా గెలుపొందిన మొదటిసారే రాష్ట్ర క్యాబినెట్‌లో చోటు దక్కించుకున్నారు. కానీ, 2004 ఎన్నికల్లో పీ జనార్ధన రెడ్డి, 2009 ఎన్నికల్లో దానం నాగేందర్ చేతిలో ఓటమి పాలయ్యారు. 2014లో తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత టీఆర్ఎస్‌లో చేరారు. ఆయన మృతికి సిఎం కెసిఆర్ , చం÷-దరబాబు సహా పలువురు నాయకులు సంతాపం ప్రకటించారు.

## కుక్కలదాడిలో మరో బాలుడు మృతి

**ఖమ్మం:** రాష్ట్రంలో కుక్కల దాడిలో మరో బాలుడు బలయ్యాడు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండల పరిధిలోని పుటనీతండాలో భరత్ అనే ఐదేళ్ల బాలుడు కుక్కల దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. ఆదివారంసాయంత్రం ఇంటి ముందు ఆడుకుంటున్న భరత్ పై కుక్కలు దాడి చేశాయి. తీవ్ర గాయాలైన బాలుడిని హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే ప్రాణాలు వదిలాడు. అక్కడి నుంచి స్వగ్రామానికి తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు కుటుంబ సభ్యులు. బాలుడి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. కుక్కల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితమే హైదరాబాద్ లోని అంబర్ పేటలో ఆరేళ్ల బాలుడు కుక్కల దాడిలో చనిపోయిన సంగతి తెలిసిందే.. అపుడు ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేగింది. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే బాలుడు చనిపోయాడనే ఆరోపణలు వెల్లువెత్తాయి. కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరినా ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రజలు విమర్శిస్తున్నారు.

## గుండెపోటుతో పోలవరం ప్రాజెక్టు ఇఇ పానుగోటి మృతి

**ఏలూరు:** పోలవరం ప్రాజెక్టు ఇఇ పొనుగోటి ఆదిరెడ్డి (55) గుండెపోటుతో మరణించారు. సెలవుపై నాలుగు రోజుల క్రితం తన స్వగ్రామమైన నెల్లూరుకు వెళ్లారు. తిరిగి సోమవారం తెల్లవారుజామున పోలవరంలోని జలవనరుల శాఖ క్వార్టర్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. కొద్ది సేపటికే గుండెపోటుతో కుప్పకూలిపోయారు. గమనించిన సిబ్బంది ఆయనను పోలవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆదిరెడ్డి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఒబిసిటీతో పాటు బిపి, షుగర్ ఎక్కువగా ఉండడంతో గుండెపోటు వచ్చిందని, ఆస్పత్రికి తీసుకువచ్చేలోపే ప్రాణాలు పోయాయని వైద్యులు రేణుక తెలిపారు. ఆదిరెడ్డికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని ఆయన స్వగ్రామం నెల్లూరుకు తరలించారు. పోలవరం ప్రాజెక్టులో ఆయన రెండేళ్లుగా పనిచేస్తున్నారు. గత ఏడాది వరదలు వచ్చిన సమయంలో సైతం ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగవంతానికి ఎంతో కృషి చేశారు. ఆదిరెడ్డి సేవలు మరువలేనివని, ఆయన లేని లోటు తీర్చలేనిదని ప్రాజెక్టు ఎస్ఇ నరసింహమూర్తి, సిఇ సుధాకర్‌బాబు, ఇఇ బాలకృష్ణ, మెగా ఇంజినీరింగ్ సిజిఎం ముద్దుకృష్ణ, మురళీకృష్ణ అన్నారు.

## స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు

**ఏలూరు:** ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు అధికారులు తెలిపారు. స్థానిక సంస్థల కోటా ఉమ్మడి జిల్లాకు సంబంధించిన సోమవారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. ఓటు వేసేందుకు స్థానిక సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున ఆసక్తి కనబరిచారు. అయినప్పటికీ ఎక్కడ కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ పోలింగ్ లో 6 గురు అభ్యర్థులు బరిలో ఉండగా అందులో వై ఎస్ ఆర్ సి పి నుండి కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్ లు, స్వతంత్ర అభ్యర్థులు వీరవల్లి చంద్రశేఖర్, దేవరపల్లి ఆదాం, గోరింక దాసు, పసల వెంకటాచలం పోటీ పోటీ చేశారు. ఈ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం ఉమ్మడి జిల్లాలో ఏలూరు, జంగారెడ్డిగూడెం, కొవ్వూరు, నరసాపురం, భీమవరం ప్రాంతాలలోని ఎంపిడిఓ కార్యాలయాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో 1105 గురు ఓటర్లు ఓటు హక్కును వినియోగి చుకోవాల్సిఉంది. వారిలో 856 మంది ఎంపీటీసీలు, 48 మంది జెడ్పిటిసిలు, 180 మంది కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ఉండగా మరో 21 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. వీరందరూ ఓటు హక్కును వినియోగిచుకోనే పోలింగ్ కేంద్రాల వద్ద 6 గురు ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 12 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 6 గురు ఇతర పోలింగ్ సిబ్బంది, 7 గురు మైక్రో అబ్జర్వర్లు, 5 గురు జోనల్ అధికారులను నియమించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, సిసి కెమెరాల ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగా సుమారు 437 మందితో పోలీస్ బందోబస్తు నియమించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో మొత్తం ఓట్లు 1105 కాగా 1088 ఓట్లు పోలైన్నాయి, 98.46 శాతం నమోదయ్యాయి. ఈ నెల 16న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

## వివేకానంద హత్యకేసులో అవినాశ్ పాత్ర

**హైదరాబాద్:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తనపై సీబీఐ తీవ్రమైన చర్యలు తీసుకోకుండా ఆదేశించాలంటూ కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. అవినాష్ విచారణకు సంబంధించిన వివరాలను సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు సీబీఐ అందించింది. 10 డాక్యుమెంట్లు, 35 మంది సాక్షుల వాంగ్మూలాలు, కొన్ని ఫొటోలను కోర్టుకు సమర్పించింది. అవినాష్ విచారణను ఆడియో, వీడియో ద్వారా రికార్డు చేస్తున్నట్లు కోర్టు దృష్టికి సీబీఐ తీసుకొచ్చింది.

# ఎమ్మెల్యే అనుచరుడి కబ్జా భాగోతం



కూల్చివేతల అనంతరం మీడియాతో మాట్లాడుతున్న కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో సంజీవరావు



రెవెన్యూ అధికారులపై ఆరోపణలు చేస్తునా ఎస్కే ఆబీద్



కుత్బుల్లాపూర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ పరమేశ్ రెడ్డి (ఫైల్ ఫోటో)





**కుత్బుల్లాపూర్, (గ్రామ దండోరా):** మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని గాజులరామారం ఓ బంగారు బాతు గుడ్డులా మారింది. ఇక్కడ ఎవరైనా, ఎప్పుడైనా తమకు తోచినంత ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకోవచ్చంటున్నారు ఇక్కడి ప్రజలు దీనికి కావలిసిన క్వాలిఫికేషన్ మాత్రం ఎమ్మెల్యే అనుచరులైతే చాలా, అంతేనా ఇంకేమైనా కావాలా అంటే.. అదొక్కటి చాలు మిగతావన్నీ వాటంతట అవే వస్తాయంటున్నారు విషయం తెలిసినవారు. గాజులరామారం డివిజన్ లో చాలా వరకు ప్రభుత్వ భూములున్నాయి. ప్రధానంగా ఇక్కడి సర్వే నంబర్ 239, 329/1, 342, 342/1 లోని ప్రభుత్వ భూముల్లో గత పది సంవత్సరాలుగా ఆక్రమణలు జరుగుతున్నాయి. గతంలో ఎక్కడో ఒక చోట అరవై, ఎనభై గజాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి అందులో చిన్న చిన్న గదులు నిర్మాణం చేసుకుని కొందరు సొంత ఇండ్లు లేక, మరికొందరు వాటిని అమాయక ప్రజలకు అమ్మి సొమ్ము చేసుకుని వారి అవసరం తీర్చుకునేవారు. ప్రభుత్వ భూమిని అమ్మి సొమ్ము చేసుకున్న వారిపై కేసులు నమోదు చేసి అప్పటి రెవెన్యూ అధికారులు కబ్జాదారులను జైలుకు పంపేవారు. దీంతో ఎంతో కొంత భయంతో ఉండేవాడు. ప్రస్తుతం మాత్రం వీటన్నింటికీ భిన్నంగా వ్యవహరిస్తూ ఎకరాల్లో ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ పట్టపగలే వాటిలో అక్రమ నిర్మాణాలు చేపడుతూ రెవెన్యూ అధికారులకు సవాలుగా మారుతున్నారు. ఇంత జరుగుతున్నా కుత్బుల్లాపూర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ పరమేశ్ రెడ్డి మాత్రం ఎన్ని ఆక్రమణలు జరిగితే అంత దండుకోవచ్చనే ఆలోచనతో ఇక్కడి ఆక్రమణ ల విషయాలను కొద్ది రోజులు స్థానిక ఎమ్మార్వో కు తెలియకుండా కావలికారులైనటువంటి నాగరాజు, దేవ లను మచ్చిక చేసుకుని వారి ద్వారా భూకబ్జాదారులతో సత్సంబంధాలు ఏర్పరుచుకుని లక్షల రూపాయలు దండుకుని జేబులు నింపుకున్నాడంటూ స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సదరు భూకబ్జాల వ్యవహారాన్ని ఎమ్మార్వో సంజీవరావు దృష్టిలో పెట్టాడు. అప్పటి నుండి ఎమ్మార్వో సంజీవ రావు సైతం తన జేబు నింపుకోవటం మొదలు పెట్టాడు. కుత్బుల్లాపూర్ రెవెన్యూ కార్యాలయం సాక్షిగా మంతనాలు జరపటం, ఆ తర్వాత దగ్గరలో ఉన్న త్రీ స్టార్ హెూటల్ లో మకాం వేయటం, కాస్ట్లీ మద్యం సేవించటం, అమ్మిన ప్లాట్ ల డబ్బుల లెక్క చూసుకోవటం, ఎవరెవరికి ఎంత రావాలో పంచుకుని అక్కడ నుండి ఎవరి దారిన వారు వెళ్ళిపోవటం అంతా ఒక పథకం ప్రకారం జరిగేలా ప్లాన్ చేసుకుంటారంటూ మండి పడుతున్నారు కొందరు సామాజిక కార్యకర్తలు. ఈ విషయం అంతా అటూ ఇటూ చేరి కొద్ది రోజులకు ఎమ్మెల్యే దృష్టికి రావటంతో ఇక్కడి కబ్జాదారులను ఎమ్మెల్యే కేపీ వివేకానంద మందలించినట్లు సమాచారం. ఖాళీ ప్లాట్ లను అమ్మి, మళ్ళీ వాటినే వేరేవారికి ఎక్కువ ధరకు అమ్మి సొమ్ము చేసుకుంటుండటంతో.. కొందరు బాధితులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లటంతో విషయమంతా చిట్లి, చిట్లి వానజల్లయినట్టుగా నియోజకవర్గమంతా తెలిసిపోయింది. అప్పటివరకు మాజీ ఎమ్మెల్యే వెనకాల తిరిగే ఇక్కడి కబ్జాదారుడు మద్దెల సాయిబాబా ప్రస్తుత ఎమ్మెల్యే కేపీ వివేకానంద సరసన చేరాడు. దీంతో తన భూకబ్జాలకు ఏమాత్రం ఆటంకం ఉండదని ఆలోచించిన సాయిబాబా మరింతగా రెచ్చిపోయి మూడు వందల ఇండ్ల నిర్మాణాలతో ఒక బస్తీనే ఏర్పాటు చేశాడు. ఇక్కడ జరుగుతున్న భూకబ్జాలు, అక్రమ నిర్మాణాలన క్యాప్చర్ చేస్తూ ఎవరో ఓ వ్యక్తి డ్రోన్ ఎగురవేసి అందులో నిక్షిప్తం చేసి, వాటిని స్థానికంగా ఉన్న కొందరు వ్యక్తులకు పంపించాడు. అప్పటివరకు మాటలవరకే తెలిసిన వీరి కబ్జా భాగోతం స్థానికంగా ఒక్కసారిగా కలకలం రేపింది. ఒక సినిమా ను తలపిస్తున్న ఇక్కడి భూకబ్జాలు భాతరదేశంలోనే ఒక పెద్ద ఆర్థిక కుంభకోణంగా నిలిచిపోతుందంటున్నారు నిపుణులు. ఒక్కో ప్లాట్ పది లక్షల రూపాయలకు అమ్ముకున్నా సుమారు ముప్పై కోట్ల రూపాయల కుంభకోణం కళ్ళకు కట్టినట్టు కంపించినా తమకేమీ తెలియదన్నట్టు నామమాత్రపు కూల్చివేతలు చేస్తూ, ఫోటో షూట్లకు వచ్చినట్లుగా కూల్చివేతలు జరుపుతూ వాటిని పై అధికారులకు నివేదక పంపుతారు స్థానిక ఎమ్మార్వో, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు. దీనికంతటికీ ప్రధాన కారణం ఇక్కడి కబ్జాదారుడు సాయిబాబా ఎమ్మెల్యే అనుచరుడు కావటమేనంటున్నారు ఇక్కడి జనం. తాజాగా కూల్చివేతలు జరిపిన ఎమ్మార్వో సంజీవ రావు మీడియాతో మాట్లాడుతూ.. ఇక్కడ ఎవరు కబ్జాలు చేస్తున్నారో తెలియటం లేదు, కూల్చివేతలు జరిపిన వాటిలో ఎవరైనా పేదలుంటే వారిని గుర్తించి వారికి ప్రభుత్వం నుండి సహాయం అందేలా చూస్తామనటం పలు అనుమానాలకు తావిస్తుంది. కొన్ని వందల సంఖ్యలో ఇండ్లు నిర్మించి, బస్తీ మధ్యలో ఉన్న క్రషర్ మిషన్ కార్యాలయాన్ని చర్చిగా మార్చి లక్షలు దండుకున్న కబ్జాదారులు ఈ ఎమ్మార్వో కు తెలియదా, ఈ భూకబ్జాల తతంగాన్ని ఎమ్మార్వో దృష్టికి తీసుకువచ్చిన వారిపై దారుణంగా కొందరు గూండాలను పెట్టి దాడులు చేపించిన సాయిబాబా గురించి తెలియదా అంటూ మండి పడుతున్నారు ఇక్కడి ప్రజలు. సర్వే నంబర్ 342, 342/1 లోని ప్రభుత్వ భూములను ఆక్రమించి ఎమ్మార్వో డ్రైవరు అకౌంటు లో పదహారు లక్షలు వేసుకున్నట్టు ఆరోపించిన ఎస్కే ఆబీద్ మాటలకు సదరు ఎమ్మార్వో ఏం సమాధానం చెబుతారంటూ ప్రశ్నిస్తున్నారు విషయం తెలిసినవారు. ఇంత జరుగుతున్నా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే మాత్రం కబ్జాదారులకు అండగా నిలుస్తున్నాడానే ఆరోపణలు ఎదుర్కుంటున్నాడు. ప్రజల ఎమ్మెల్యే కాదు, కబ్జదారులకు మాత్రమే ఎమ్మెల్యే అంటూ గుసగుసలాడుతున్నారు ఇక్కడి ప్రజలు. దీంతో 'ఎమ్మెల్యే, ఎమ్మార్వో.. ఓ కబ్జాదారుడు' అంటూ 'అమ్మా, నాన్న.. ఓ తమిళ అమ్మాయి' సినిమా టైటిల్ ను గుర్తు చేసుకున్నారు స్థానిక ప్రజలు. దీంతో కైసర్ నగర్లోని రెండువందల గజాల స్థలంలో జీ ప్లస్ టూ ప్లస్ పెంట్ హౌస్ ను నిర్మించుకున్నాడు సాయిబాబ.

### భూకబ్జాలతో ఆదరణ కోల్పోతున్న ఎమ్మెల్యే వివేక్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూములను కబ్జా చేసి అమ్మి సొమ్ము చేసుకుంటున్న కొందరు భూకబ్జాదారులు ఎమ్మెల్యే వివేక్ అనురులుగా ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం మరికొంత మంది కబ్జాదారులు ఎమ్మెల్యే వివేక్ కు అనుచరులుగా మారారు. ఇప్పటికే ఈ భూకబ్జాలు వాటి వ్యవహారం నచ్చకపోవటంతో కొందరు కార్పొరేటర్లు ఎమ్మెల్యే వివేక్ ను వీడి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ శంభీపూర్ రాజు కు మద్దతుగా ఉన్నారు. ఇప్పటికే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న నాలుగు డివిజన్లలో ఎమ్మెల్యే పై అసమ్మతి పెరిగిందని స్థానిక ప్రజలు అంటున్నారు. ప్రధానంగా గాజులరామారం డివిజన్లో ఉన్న ప్రభుత్వ భూములు ఆక్రమిస్తున్న బురగరాజు, సాయిబాబా, మసూద్, ఇబ్రాహీం, గౌస్ పాషా, రమేష్, మధు, వెంకటేశ్ లాంటివారికి స్థానిక ఎమ్మెల్యే అండదండలు దండుగా ఉన్నాయని నియోజకవర్గ ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికే కొన్ని డివిజన్లలోని ప్రజలు కేపీ వివేకానంద ఈ భూకబ్జాలతో అందినకాడికి దండుకుంటున్నాడాని మండిపడుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధి దేవుడెరుగు.. ప్రభుత్వ భూములు మాయం చేయటంలో మాత్రం ఎమ్మెల్యే చేతివాటం బాగానే ఉందంటూ చర్చించుకుంటున్నారు ఇక్కడి ఓటర్లు.

### ఎమ్మార్వో, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆస్తులపై విచారణ జరపండి

కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని ప్రభుత్వ భూములను రక్షించాల్సిన ఎమ్మార్వో, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అక్రమ నిర్మాణాలను ఎప్పటికప్పుడు కూల్చివేసి, భూకబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సింది పోయి, కొన్ని వందల ఇండ్ల నిర్మాణం జరిగేవరకు కాలాయాపన చేస్తూ, ఒక్కో ప్లాట్ కు మూడు లక్షల రూపాయలు దండుకుంటున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నా వీరిపై ఇప్పటివరకు జిల్లా కలెక్టర్ ఎందుకు చర్యలు తీసుకోవటం లేదు. భూకబ్జాదారులపై దృష్టి సారించిన ఎస్వోటీ పోలీసులు ఇప్పటికివరకు ఏ రకమైన నివేదిక తయారు చేశారంటూ స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఓ వైపు ఇక్కడి ప్రభుత్వ భూముల ఆక్రమణల పై వార్తలు ప్రచురించిన, కవరేజీ కి వెళ్ళిన కొందరు విలేకరులపై భూకబ్జాదారులు భౌతిక దాడులకు పాల్పడుతుంటే పోలీసులు సైతం చూసీ చూడనట్టు వ్యవహరించడం దేనికి సంకేతమంటూ పెదవి విరుస్తున్నారు కొందరు సామాజక కార్యకర్తలు. భూకబ్జాదారుల వద్ద ఒక్కో రూము నిర్మించుకోవటానికి మూడు లక్షల రూపాయల చొప్పున రెవెన్యూ ఇన్స్పెక్టర్ పరమేశ్ రెడ్డి, ఎమ్మార్వో సంజీవరావు తీసుకుంటున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేసిన విషయం ఎందుకు సర్దుమనిగింది, ఎమ్మార్వో డ్రైవరు అకౌంటు లో భూకబ్జాదారుడు సాయిబాబా పదహారు లక్షల రూపాయలు జమచేశాడంటూ సోషల్ మీడియా / వీడియో సాక్షిగా ఎస్కే ఆబీద్ చేసిన ఆరోపనలకు ఎమ్మార్వో సంజీవ రావు ఏం సమాధానం చెబుతారు అంటూ ప్రశ్నిస్తున్నారు డివిజన్ ప్రజలు. దేవేందర్ నగర్ నుండి మొదలుకుని కైసర్ నగర్ వరకు ప్రభుత్వ భూమిలో వెలసిన కొన్ని వందల అక్రమ నిర్మాణాలకు తమ సహకారం లేదని ఎమ్మార్వో సంజీవరావు సమాధానం చెప్పగలరా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ భూములు కాపాడలేని ఎమ్మార్వో ఉంటే ఎంత, లేకపోతే ఎంత.. వెంటనే తన ఉద్యోగానికి రాజీనామా చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఓ ప్రత్యేక నిఘా విభాగాన్ని ఏర్పాటు చేసి ఇలాంటి లంచగొండి అధికారుల చిట్టా చింపాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు. కుత్బుల్లాపూర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ పరమేశ్ రెడ్డి, ఎమ్మార్వో సంజీవరావు ఆస్తులపై ఏసీబీ దాడులు నిర్వహించి, వీరి అక్రమ సంపాదన వెలికితీయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.





















## ఓటు వేసేందుకు బారులు తీరిన ఉపాధ్యాయులు

**శామీర్ పేట్,(గ్రామ దండోరా):** శామీర్ పేట్ మండలంలో ఉపాధ్యాయా ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి,ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను ప్రిసైడింగ్ అధికారిగా ఎం స్వామి వ్యవహరించారు.శామీర్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ స్టేషన్ నెం97లో మొత్తం149ఓట్లకు గాను125మంది ఉపాధ్యాయిని ఉపాద్యాయులు తమ ఓటును వినియోగియకున్నారు. ఇందులో పురుషులు59,స్త్రీలు56 మొత్తం125మంది ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటును వినియోగించుకున్నారని ప్రిసైడింగ్ అధికారి స్వామి తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శామీర్ పేట్ సీఐ సుదీర్ కుమార్ గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.ఇందులో పోలింగ్ సిబ్బంది,పోలీసులు పాల్గొన్నారు.



## శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న - కాట సుధా శ్రీనివాస్ గౌడ్

**గ్రామ దండోరా, న్యూస్ పటాన్చెరు:** జిన్నారం మండలం వావిలాల గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొని దర్శించుకున్న లిసంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, సర్పంచ్ సుశాంతి నవనీత్ రెడ్డి, వార్డ్ సభ్యులు కరుణాకర్, సాయి, గ్రామ అధ్యక్షుడు నర్సింలు, వెంకటేష్, రాజు, రమేష్ గౌడ్, దుర్గయ్య, గణేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు



## భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్స్ ( బి ఆర్ టి యు ) ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

**రామచంద్రాపురం, గ్రామ దండోరా న్యూః:** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పటాన్చెరు పారిశ్రామిక వాడలోని పెన్నార్ పరిశ్రమలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో BRTU రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్ ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పరిశ్రమ ఆవరణలో కార్మికులతో కలిసి మొక్కలు నాటారు. తెలంగాణ జాగృతి సంస్థ ద్వారా బతుకమ్మ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప నాయకురాలు ఎమ్మెల్సీ కవిత అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు: వెంకటరావు, లక్మారెడ్డి, సావిత్రి, పెంటయ్య, రమోహన్రావు, శ్రీరామ్, దిలిప్, మహేష్, రాజు, బివిరావు, సునిల్, బుచ్చిరెడ్డి, రాజన్న , రాజేందర్, రామకృష్ణ, సురెష్, రమణ, లింగయ్య, శ్రీనివాస్ మరియు కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## రక్తదానం ద్వారా మరొకరికి ప్రాణదానం కలుగుతుంది

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్

**గ్రామ దండోరా, న్యూస్ పటాన్చెరువు:** జిన్నారం మండలం ఖాజీపల్లి గ్రామంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ గారి జన్మదిన సందర్భంగా ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి హాజరై ప్రారంభించారు ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాన్ని కొనియాడారు రక్తదానం చేయడం వల్ల చేసినవారికి కొత్త రక్తం ఏర్పడి ఆరోగ్యం గా ఉంటారని అన్నారు. అలాగే ఎన్నో శస్త్ర చికిత్సల్లో దానం చేసిన రక్తాన్ని వినియోగించడంతో ఎంతోమంది ప్రాణాలు కాపాడిన వారమవుతామని తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు ముందు మరిన్ని చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఎన్ఎంఆర్ యువసేన సభ్యులకు నేనెప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సురేష్,శ్రీను, ఆంజనేయులు, చంద్రయ్య, మల్లేష్, రవిందర్, శ్యాంబాబు, హబిడ్, జితేందర్, హరీష్, శ్రీకాంత్, లక్ష్మణ్, రవి, ప్రవీణ్, ఏన్ అర్ ఏం యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# వైకల్యాన్ని జయించిన ప్రపంచ పరిశోధకుడు

### బి స్టీఫెన్ విలియం హాకింగ్



**గ్రామ దండోరా:** స్టీఫెన్ హాకింగ్ 5 వ వర్ధంతి సందర్భంగా ) వైకల్యం అనేది శరీరానికే కానీ ప్రతిభకు. ప్రావీణ్యానికి. పట్టుదలకు అడ్డు కాదు అని నిరూపించిన ప్రపంచ భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్. జీవితంలో సాధించాలనే ఆసక్తి ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించాడు. కదల లేని స్థితి. మాట్లాడలేని పరిస్థితి. కేవలం చక్రాల కుర్చీకి పరిమితమై కంప్యూటర్ సహాయంతో తన దవడ ఎముక సహాయంతో తన ఆలోచనలను ఆచరణలో పెట్టి పరిశోధనలను ప్రపంచస్థాయికి తెలియజేసిన మహానుభావుడు.తన జీవితం నేటితరం వారికి ఎంతో స్ఫూర్తిదాయకం. తాను మనకు కళ్ళముందు లేకున్నా తన పరిశీలనలను మన ముందు కనబడుతున్నాయి.నేటి ఆధునిక శాస్త్రజ్ఞులకు అవి పరిశోధన గ్రంథాలుగా ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. బాల్యం1942 జనవరి 8 వ తేదీన ఇంగ్లాండులో జన్మించారు. తన 21 వ ఏట స్కిరో సిస్ అనే కండరాల వ్యాధి లక్షణాలతో శరీరం చచ్చుబడిపోవడం.నడుస్తూ పడిపోవడం.ఆహారం కూడా తినలేని పరిస్థితి.బూట్లు కూడా వేసుకోలేని పరిస్థితి.మెదడు మాత్రమే పనిచేస్తుంది. శరీర భాగాలు అన్ని కదలలేని పరిస్థితి తో మొదట కొన్ని రోజులు చేతి బొటనవేలు పనిచేసింది. ఆ తర్వాత అది కూడా పనిచేయకపోవడంతో తన దవడ సహాయంతో కంప్యూటర్ తో తన భావాలను తెలియజేసేవాడు. కేవలం చక్రాల కుర్చీకే పరిమితమైనాడు. డాక్టర్లు మొదట కేవలం 2 సంవత్సరాలు మాత్రమే బ్రతుకుతాడు అని చెప్పినారు. కానీ తాను మరణం అంచున క్షణాలు 49 సంవత్సరాల పాటు మరణం అంచున రోజులు లెక్కిస్తూ గడిపాడు. ప్రముఖ భౌతిక శాస్త్రవేత్తగా . కాస్మోలాజిస్టు గా ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నాడు.పరిశోధనలు1). 1956 లో తాను రాసిన పరిశోధక వ్యాసం ప్రోవర్టిస్ అఫ్ ఎక్స్ పోండింగ్ యూనివర్సిస్ అనే పరిశోధన చాలా గొప్ప నైనది 2) 1970 లో కృష్ణ బిలంపై క్వాంటం థియరీ లో కృష్ణ బిలం కూడా రేడియేషన్ ను ెలువరిస్తాయని కనుగొన్నాడు.3) 1971 లో బిగ్ బ్యాంకు పై పరిశోధన చేశాడు 4) ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీలో పరిశోధనలు కొనసాగించి. కేం బ్రిడ్జి యూనివర్సిటీలో సైంటిస్ట్ గా సెంటర్ ఫర్ థి యారటికల్ కాస్మాలజిస్ట్ రీసెర్చ్ డైరెక్టర్ గా విధులు నిర్వహించడం జరిగింది 5 ) కృష్ణబిలం బ్లాక్ హెూల్ సిద్ధాంతాలపై ప్రపంచ స్థాయిలో భౌతిక శాస్త్రంలో అతి ఉన్నతమైన పరిశోధనలు కొనసాగించాడు.ల 6 ) ప్రముఖ శాస్త్రవేత్త గెలీలియో చనిపోయిన 300 సంవత్సరాల తర్వాత ఈ రంగంలో తన ద్వారా పరిశోధనలు జరిగాయి.7 ) 1959 లో నేచురల్ సైన్స్ విద్య కోసంస్కాలర్షిప్ పరీక్షలో ఉత్తీర్ణత.8 ) 1962 లో భౌతిక శాస్త్రంలో స్పెషలైజేషన్ కోర్సులో ఉత్తీర్ణత వైవాహిక స్థితి తాను మొదట కేం బ్రిడ్జి యూనివర్సిటీలో చదువుతున్న కాలంలో ోటి విద్యార్థి జానా వెల్ల తో ప్రేమ వివాహం 1965 లో జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు. ఒక కుమార్తె జన్మించిన తర్వాత 1995 లో విడిపోయినారు.తర్వాత తాను రెండవ వివాహం తనకు ఆరోగ్య విషయాలు చూసుకునే నర్స్ అయినా మాసన్ తోఓ1980 లో వివాహం జరిగింది. వీరు కూడా 2006 లో విడిపోయారు. రచనలు 1)1984 లో. ఏ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ టైమ్ అనే పుస్తకం రాశాడు . ఇది 40 భాషలలో ప్రచురణ అయింది. ఈ కాపీలు అమ్మడంలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు లభించింది.237 వారాలపాటు ధారావాయికగా ప్రచురణ పొందిన గొప్ప రచన.2తెలుగులో. కాలం కథ అనే ప్రచురణ ద్వారా తన గురించి తెలుగు పాఠకులు తెలుసుకున్నారు.తను గురించి సినిమా 2014 లో తన జీవిత విశేషాలతో. తన పరిశోధనల గురించి ది థియరీ ఆఫ్ ఎవ్రీథింగ్ అనే సినిమా చాలా ప్రజా ఆదరణ పొందింది.సేవలు1). రాయల్ సొసైటీ సంస్థలో గౌరవ సభ్యులు2 ). ఫాన్ టిఫికల్ అకాడమీ ఆఫ్ సైన్స్ లో వితకాల సభ్యులు 3) బి బీసీ లో 100 మంది జాబితాలో 25 వ స్థానంలో ఉన్నారు. పురస్కారాలుజ1) 1975 లో ఎడిటాంగ్ మోడల్2 ) 1976 లోరాయల్ సొసైటీ హుగ్స్ మోడల్3 ) 1979 లో ఆల్బర్ట్ ఐన్స్టీన్ మోడల్4 ) 1982 లోర్డర్ ఆఫ్ బ్రిటిష్ ఏ బై ఫర్ ( కమాండర్ )5) 1985 లో రాయల్ అస్థానమికల్ సొసైటీ బంగారు పతకం 6) 1986 లో ఫొంటిఫిషియల్ అకాడమీ ఆఫ్ సైన్స్ లోసభ్యత్వం 7) 1988 లోభౌతిక శాస్త్రంలో అంతర్జాతీయ బహుమతి8) 1989 లో కాన్ కార్డు లో ఆస్ట్రియా ప్రిన్స్ 9 ) 1989 లో కాంపోనియన్ ఆఫ్ అవార్డు 10 ) 1999 లో అమెరికా భౌతిక శాస్త్ర సమితి వారి జూలియన్ ఎడ్గార్లెనెన్ ఫీల్డ్ ప్రైజ్11) 1989 లో ప్రిన్స్ ఆఫ్ అస్తురి యాన్ అవార్డు 12 ) 2003 లో కేస్ వెస్టన్ రిజర్వు విశ్వవిద్యాలయం వారి మైకెల్ సన్ అవార్డు .13 ) 2006 లోరాయల్ సొసైటీ కాప్లే మోడల్ అవార్డు 14 ) అమెరికన్ అత్యున్నత పురస్కారం ప్రెసిడెన్షియల్ మోడల్ ఆఫ్ ఫ్రీడమ్ స్టీఫెన్ విలియం హాకింగ్ 21 సంవత్సరాల వయసులో వింత వ్యాధితో బాధపడుతున్న 49 సంవత్సరాల పాటు జీవిస్తున్న కాలంలో మరణం నాకు అత్యంత సమీపంలో ఉంది అని భావించేవాడు.2018 మార్చి 14 వ తేదీన స్టీఫెన్ విలియం హాకింగ్ భౌతికంగా ఈ లోకం విడిచి వెళ్లిపోయారు.

# ప్రజలను మోసం చేస్తున్న బిజెపి, బిఆర్ఎస్‌లు

**భయంలేనప్పుడు ఢిల్లీలో అంతమంది మంత్రులేందుకు**

**మహిళగా తెలంగాణ పరువు తీసిన కవిత**

**రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీలోనే మహిళలపై లైంగిక వేధింపులు**

**సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్**



**గ్రామ దండోరా, సిద్ధిపేట జిల్లా బ్యూరో:** మద్యం కుంభకోణం కేసుల్లో సీఎం కేసీఆర్ కుమార్తె, టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత, బిజెపి లు ఈడీల పేరిట నాటకాలు ఆడుతున్నారని వాస్తవానికి టిఆర్ఎస్ బిజెపి పార్టీలు రెండు ఒకటేనని వారు చేస్తున్న వింత చేష్టలతో ప్రజలను మోసం చేస్తున్నారని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ ఆరోపించారు. ఢిల్లీలోని ఈడి కార్యాలయంలో శనివారం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణం కేసుల్లో విచారణ సమయంలో భాగంగా ఆ పార్టీకి చెందిన మంత్రులు ఢిల్లీలో తిష్ట వేశారని చెప్పారు. ఎమ్మెల్సీ కవిత తప్పు చేయనప్పుడు అంతమంది మంత్రులు నాయకులు కార్యకర్తలు ఢిల్లీకి ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. కవితను అవమానిస్తే తెలంగాణ మహిళలను అవమానించినట్టేనని చెప్పడం సరికాదని, కవితలాగా ఏ మహిళలు కూడా ఇలాంటి కుంభకోణం కేసులు చేయడం లేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకే బిజెపి టిఆర్ఎస్ లు వారి చేష్టలతో అరెస్టులంటూ, తెలంగాణ ప్రజలను అల్లర్ల పేరిట భయాందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. పార్టీపరంగా నిరసన తెలిపే హక్కు ఎవరికైనా ఉందని, అది తెలంగాణలో చేసి నిరసన తెలిపితే సరిపోతుందని ఢిల్లీకి వెళ్లి మరీ నిరసనలు తెలపాలా అంటూ ఎద్దేవా చేశారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని తలుపులు పగలగొట్టి అరెస్టు చేసినప్పుడు ఈ భయం కనిపించలేదని ప్రశ్నించారు. అధికారం ఉంది అని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే వారికి రాబోయే రోజుల్లో ఇదే గతి పడుతుందని హెచ్చరించారు. రాష్ట్ర దేశ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో ఈ రెండు ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పడం ఖాయం అన్నారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు మితిమీరిపోతున్నాయని టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులే మహిళలను వేధిస్తూ లైంగికంగా గురి చేస్తున్నారని అన్నారు. ఆ పార్టీలోనే మహిళలకు భరోసాని కల్పించని సీఎం కేసీఆర్ రాష్ట్రంలో మహిళలకు ఇలా రక్షణ ఇస్తారని అన్నారు. పైగా మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలని ఢిల్లీలో కవిత ధర్నా చేయడం ఎంతవరకు సభబని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరీ మధు. యువజన కాంగ్రెస్ నాయకులు గయాజుద్దీన్ హసునుద్దిన్. ఓవెజ్ రవి శంకర్. తదితరులు పాల్గొన్నారు

## స్త్రీలు తలనీలాలు మొక్కుగా చెల్లించవచ్చా?

**తిరుమల మనోహర్ ఆచార్య**

**శ్రీ రామానుజ యాగ్నిక పీఠం దక్షిణభారతదేశ సహాయ కార్యదర్శి**



**శామీర్ పేట్,(గ్రామ దండోరా):** తలనీలాలు మొక్కుగా సమర్పించు కోవడం అనాదిగా వస్తున్న ఆచారం, మిగిలిన క్షేత్రాలకన్నా తిరుమల వెంకన్న ఆలయంలో ఈమొక్కుని చెల్లించుకొనే భక్తులు చాలా ఎక్కువగా ఉంటారు.ఆడవారు కూడా తలనీలాలు స్వామివారికి సమర్పిస్తూంటారు,కానీ ఆడవారు ఇలా తలనీలాలు సమర్పించవచ్చా?ఎప్పుడు సమర్పించాలి అనే విషయాన్ని పండితులు ఇలా వివరిస్తున్నారు. సాధా రణంగా పిల్లలకి పాపకి,బాబుకి కూడా తొమ్మిదవనెలలో తల నీలాలు తీయిస్తారు.ఇక్కడ ఈ మధ్య తెలియక కొంతమంది ఎదవా నెలలోనే పిల్లలకి తలనీలాలు తీయించడం అనేది చేస్తున్నారు.ఆవిధంగా చేయకూడదు అని శాస్త్రం చెబుతోంది. ఒకవేళ తొమ్మిదోనెలలో కుదరకపోతే,పదకొండవ నెల ఆపైన మూడవ ఏడాది లేకపోతె,ఐదవ ఏడాది తీయించవచ్చు. అంతేకానీ తొమ్మిది నెలలు నిండకుండా మాత్రం తలనీలాలు తీయించ కూడదు.దీనితర్వాత,అంటే,తొలిసారి తలనీలాలు తీయించిన తర్వాత,ఆడపిల్లలకి శిరోముండనం చేయించకూడ దు, మొక్కును కూడా మూడు కత్తెరలు మాత్రమే అని మొక్కుకోవాలి,తిరుపతి వెంకన్న దగ్గరైనా సరే, మూడు కత్తెరలే ఇవ్వాలి. అంతే కానీ పూర్తిగా కళ్యాణం చేయించుకోకూడదు. ఇది మన సంప్రదాయం.స్త్రీలు కేవలం భర్త కైవల్యాన్ని పొంది న సందర్భం లో తప్ప, అన్యథాశిరోముండనం చేయించుకోకూ డదని శాస్త్రం. కాబట్టి, వీలైనంతవరకూ ఆ స్వామికి తలనీలా లు పురుషులైతే, సంపూర్ణంగా సమర్పించండి. స్త్రీలైతే, మొక్కు కునేప్పుడు కూడా అయ్యా నీకు మూడు కత్తెరలు సమర్పిస్తా ను.అని మొక్కుకోండి.అప్పుడు ఈ ధర్మసందేహానికే తావుండ దు. ధర్మము కూడా చక్కగా ఆచరించబడుతుంది. సర్వేజనా సుఖినోభవంతు

# లాంగ్ పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలి

**ప్రతి పోలీస్ స్టేషన్లో అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు తగ్గించాలి**

**కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి**

**పెండింగ్ ఉన్న కేసులను అన్ని కోణాల్లో పరిశోధన పూర్తి చేసి ఫైనల్ చేయాలని సూచించారు**

**లాంగ్ పెండింగ్ కేసులు, హిస్టరీ షీట్స్ పై,పిటి కేసులు పై సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, .,**





**గ్రామ దండోరా, సిద్ధిపేట జిల్లా బ్యూరో:** హుస్నాబాద్ డివిజన్ పోలీస్ అధికారులతో హుస్నాబాద్ సర్కిల్ ఆఫీస్ లో లాంగ్ పెండింగ్ కేసులు, హిస్టరీ షీట్స్ పై,పిటి కేసులు పై సమీక్షా సమావేశం నిర్వహించారు.పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ., పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి ఎసిపి, సిఐలను, ఎస్ఐలను అడిగి తెలుసుకొని, (యస్ ఓ పి) ప్రకారం సిడి ఫైళ్ళల్లో ఇన్వెస్టిగేషన్ ఏ విధంగా ఉందో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మేడమ్ మాట్లాడుతు ఈ నెలలో సాధ్యమైనంత వరకు అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను తగ్గించలని, పూర్తిస్థాయిలో ఇన్వెస్టిగేషన్ చేసి డిస్పోజల్ చేయాలని సూచించారు. ఫోక్సో ఎస్సీ ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి.ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి, పెండింగ్ ఉన్న సీసీ నంబర్స్ త్వరగా తీసుకోవాలని సూచించారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి, కేసుల్లో శిక్షల శాతం పెంచాలి. గంజాయి, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలి, పోక్సో, ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజుల్లో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి ఛార్జిషీట్ దాఖలు చేయాలి, రౌడీలు, కేడీలు, సస్పెక్ట్ ల యొక్క కదలికలపై నిరంతరం నిఘాపెట్టాలి, ప్రతి కేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలన్నారు. సైబర్ నేరాల్లో త్వరితగతిన పరిశోధన పూర్తి చేయాలన్నారు. టార్గెట్ పెట్టుకొని పెండింగ్ ఉన్న కేసులను తగ్గించాలన్నారు. దొంగతనాల కేసుల్లో ప్రతిరోజు కేసు చేతన గురించి అన్ని కోణాల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు ఛేదించాలని సూచించారు. ఈ పెట్టి కేసులు వెంటనే డిస్పోజల్ చేయాలని సూచించారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై ద్రుష్టి సారించాలి. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జిలు మరియు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. సిసిటిఎన్ఎస్ లో డాటా ఎంట్రీ ప్రతిరోజూ మానిటర్ చేయాలని సంబంధిత ఎస్ఐలకు సూచించారు. సీసీ కెమెరాలను ప్రతిరోజూ మానిటర్ చేయాలని పని చెయ్యని సీసీ కెమెరాలను వెంటనే బాగు చేయించాలని సూచించారు. వర్టికల్ వారిగా ఎంట్రీ చేసిన డాటాను నోడల్ అధికారులు ప్రతిరోజు తనిఖీ చేసుకోవాలని క్వాలిటీ డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. మరియు విధినిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో పట్టణాలలో మరియు ప్రజలకు ప్రజాప్రతినిధులకు యువకులకు గ్రామాల విపిఓలు, పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ మహేందర్,హుస్నాబాద్ ఏసిపి సతీష్, హుస్నాబాద్ సీఐ కిరణ్, చేర్యాల సీఐ సత్యనారాయణ రెడ్డి హుస్నాబాద్ డివిజన్స్ ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారానికి చర్యలు

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల జిల్లా,గ్రామ దండోరా న్యూస్:** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్లు డి. మధుసూదన్ నాయక్, బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమితో కలసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. జన్నారం మండలం రోటిగూడ గ్రామానికి చెందిన చెరుకు శ్రీనివాస్ తన తండ్రి చెరుకు లచ్చన్న పేరిట గల భూమి నుండి కొంత భూమిని ఇతరులు ఆక్రమించుకున్నారని, ఈ విషయమై విచారించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం గూడెం గ్రామానికి తోట కమలాకర్ గూడెం గ్రామంలోని 1/70 చట్టం పరిధిలో గల భూమిని నిబంధనలకు విరుద్ధంగా వ్యక్తి పేరు పై చేసిన పట్టాను రద్దు చేస్తూ తమ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు



తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఏ. ఐ. ఎస్. ఎఫ్. ప్రతినిధులు తమ దరఖాస్తులో జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డులో గల గర్మిళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. జన్నారం మండలం దేవునిగూడ గ్రామపంచాయతీ చర్లపల్లి గ్రామానికి చెందిన శ్రీరాముల శ్రీనివాస్ తాను దివ్యాంగుల పెన్షన్ ప్రభుత్వం నుండి పొందుతున్నానని, తన భార్య అనారోగ్య కారణాల వలన అత్యవసర చికిత్స కోసం హైదరాబాదు వెళ్లిన కారణంగా 3వ నెల పింఛన్ తీసుకోలేకపోయానని, ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన కామెర సందీప్ నందమూరి మండలం క్యాతన్ పల్లి శివారులోని సీలింగ్ భూమిని కొందరు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, ఈ నిర్మాణాన్ని నిలుపదలు చేసి భూమిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం తీగల్పాడు గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి పూదరి చంద్రయ్య వృద్ధాప్యంలో తన పోషణ చూడవలసిన కొడుకు తన స్వార్జితమైన ఇంటి నుండి వెళ్లగొట్టారని, తన ఇంటితో పాటు పోషణ నిమిత్తం కొంత మొత్తాన్ని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం గర్మిళ్ల ప్రాంతానికి చెందిన ఎస్. ప్రశాంతి దివ్యాంగురాలిని అయిన తనకు ప్రభుత్వం అందిస్తున్న రెండు పడక గదుల ఇండ్ల పథకంలో అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం అక్కలపల్లి గ్రామానికి చెందిన చింతపురి రాందాస్ తనకు తన తాతల నుండి వారసత్వంగా వచ్చిన భూమిని ఇలాంటి లావాదేవీలు జరగకుండా ధరణిలో నిషేధించారని, తన భూమిని నిషేధిత జాబితా నుండి తొలగించి లావాదేవీలకు అనుమతించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం సూర్య నగర్ కు చెందిన క్యాతం లక్ష్మి తన భర్త పేరిట చాలా భూమిని తన పేరున విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తులను ఆయా సంబంధిత శాఖ అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీ అని చెప్పుకోవడానికి సిగ్గుండాలి రోహిత్ రావు..

**గ్రామ దండోరా, కరీంనగర్ టౌన్:** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ నాయకులు మేనేని రోహిత్ రావు నగరంలోని 19వ డివిజన్ సాలెహ్ నగర్ లో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఇందులో ప్రధానంగా త్రాగునీరు సమస్యపై స్థానిక మహిళలు ముందుకొచ్చి రోహిత్ రావుకి తమ సమస్యలను చెప్పుకోవడం జరిగింది. త్రాగునీరు సమస్య సాలెహ్ నగర్ లో రోజు రోజుకి పెరిగిపోతుందని ఈ సమస్యను ఎన్నిసార్లు అధికారులకు స్థానిక ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చిన ఏలాంటి పరిష్కార మార్గం తీసుకోకుండా స్థానిక ప్రజల పట్ల ప్రజా వ్యతిరేక విధానాన్ని అవలంబిస్తూ ప్రజా ప్రతినిధులు అధికారులు నిమ్మకు నెరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని, ఈ త్రాగునీరు సమస్య వల్ల స్థానిక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ నేత రోహిత్ రావు కి తెలపడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత రోహిత్ రావు మాట్లాడుతూ స్మార్ట్ సిటీ అని చెప్పుకొని



తిరుగుతున్న ప్రజాప్రతినిధులకు బారాస నాయకులకు సిగ్గు ఉండాలని అసంపూర్ణ అభివృద్ధితో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టుగా నగరంలో ఎన్నో సమస్యలను దాచిపెడుతూ నగర ప్రజలకు రంగుల ప్రపంచాన్ని చూపే దశలో ప్రజల్ని మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, తీగల వంతెన పేరు చెప్పుకుంటూ కనీస సౌకర్యాలను ప్రజలకు చేరవేయడం లేదని ఎద్దేవా చేశారు. స్థానిక మహిళలు త్రాగు నీటి కోసం దాదాపు 2 కిలోమీటర్లు పయనించి క్యాన్ లలో నీటిని తీసుకురావడం సిగ్గుచేటని అన్నారు. మిషన్ భగీరథ పేరుతో ఇంటింటికి మంచి నీరు అందిస్తున్నామని గొప్పలు చెప్పుకునే కేటీర్ కి ఇక్కడ సమస్యలు కనిపించడం లేదా అని ధ్వజమెత్తారు. స్మార్ట్ సిటీ యొక్క ముఖ్య ఉద్దేశ్యం నగర పౌరుల యొక్క జీవన ప్రమాణాలు పెంచడమని, నిజమైన స్మార్ట్ సిటీ ని నిర్మించాలంటే స్మార్ట్ నాయకత్వం అవసరముందని పిలుపునిచ్చారు. కరీంనగర్ మేయర్ సునీల్ రావు గారికి రాజకీయ ప్రకటనలు చేసే సమయం ఉంది కానీ నగర వాసుల సమస్యలు పరిష్కరించే సమయం లేదని ఎద్దేవా చేసారు. వీలైనంత త్వరగా ఇక్కడి నీటి సమస్యను పరిష్కరించి స్థానిక ప్రజల దాహన్ని తీర్చి వారికి సహకరించాలని డిమాండ్ చేసారు.



## సి. పి. ఆర్. పద్ధతి ద్వారా గుండెపోటు బాధితులను కాపాడవచ్చు

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల జిల్లా,గామ దండోరా న్యూస్:** సి. పి. ఆర్. పద్ధతి ద్వారా గుండెపోటు బాధితులకు సత్వర చికిత్స అందించి ప్రాణాలు కాపాడవచ్చని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జి. సి. సుబ్బారాయుడు, డి ఎస్ ఓ డా. ఫయాజ్ తో కలిసి సి. పి. ఆర్. తమలు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సి. పి. ఆర్. పద్ధతి ద్వారా గుండెపోటు బాధితులకు సత్వర చికిత్స అందించి ప్రాణాలు కాపాడవచ్చని, ప్రపంచ వ్యాప్తంగా పాశ్చాత్య దేశాలలో ఈ పద్ధతిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని, మనదేశంలో కూడా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. గుండె నొప్పికి గురైన బాధితుడికి సత్వర చికిత్స అందించి ఆసుపత్రికి చేరే లోపు ప్రమాదం నుండి తప్పించవచ్చని తెలిపారు. జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ, పోలీసు, ట్రాఫిక్, మున్సిపల్, ఆర్. టి. సి, పంచాయతీ, యువజన సంఘాలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఐదుగురు సభ్యులకు ఈ పద్ధతిపై హైదరాబాదులో శిక్షణ అందించడం జరిగిందని, ఈనెల 16వ తేదీన జిల్లాలోని గ్రామాలలో ఆశ, ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ అందించడం జరుగుతుందని, అనంతరం అందరికీ శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి భుక్య వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 5 2023 రోజున చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు ముకుంద రెడ్డి..

గ్రామ దండోరా కరీంనగర్ టౌన్: స్థానిక మానకొండూరు మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి దగ్గర సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం మూడు సంఘాల ఆధ్వర్యంలో విస్తృత జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సమావేశమునకు సిఐటియు జిల్లా అధ్యక్షులు ముకుంద రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత అనేక సంవత్సరాల నుండి పోరాడి సాధించుకున్న 39 చట్టాలను కుదించినాలుగు లేబర్ కోడ్లుతీసుకువచ్చింది అదేవిధంగా వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకాన్ని కుదించి రోజుకు 170 రూపాయలు కూలీ ఇవ్వాలని నిర్ణయం చేసింది ఇలాంటి నిర్ణయాలు చేసి పేదలకు




ప్రజలకు కార్మికులకు ఈరోజు జీవనోపాధి లేకుండా కనీస వేతనాల సౌకర్యం లేకుండా పనికి భద్రత లేకుండా కాదా నీ అంబానీ రిలయన్స్ బడా పెట్టుబడిదారుల కొమ్ముగాస్తు అనుకూలమైన చట్టాలను తీసుకొచ్చింది దీనివలన కార్మిక వర్గానికి పేదలకు పేద ప్రజలకు నష్టం జరుగుతుంది కావున ఈ నరేంద్ర మోడీ విధానాలు కనీస వేతనాలు అమలు చేయాలని పనికి భద్రత కల్పించాలని పెన్షన్ సౌకర్యం ఉండాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 5వ తేదీన లక్షలాది మందితో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లాలో ఉన్న కార్మిక వర్గానికి ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయగంటి శ్రీనివాస్ సిఐటియు మండల కన్వీనర్ ముత్యాల శ్రీనివాస్ రెడ్డి సిహెచ్ సంపత్ భద్రయ్య నాయకులు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిమాలో సి పి ఆర్ ఏ ఈ డి పై శిక్షణ కార్యక్రమన్ని ప్రారంభించిన మంత్రి గంగుల



**గ్రామ దండోరా,కరీంనగర్ టౌ౦:** కరీంనగర్ నగునూర్ లోని ప్రతిమ వైద్య కళాశాలలో ఆశ వర్కర్స్, ఏఎన్ఎమ్ లు, పంచాయితీ కార్యదర్శులు, పోలీసు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడీ సూపర్ వైజర్లు, పబ్లిక్ హెల్త్ సెంటర్ సిబ్బందికి లైఫ్ సేవింగ్ టెక్నిక్ సీపీఆర్ & ఏఈడీ పై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలోఏం ఎల్ సి పాడి కౌశిక్ రెడ్డి , నగర మేయర్ సునీల్ రావు , జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, పోలీస్ కమీషనర్ సుబ్బారాయుడు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణచౌక్ లో జాగృతి ఆధ్వర్యంలో ఏం ఎల్ సి కవిత జన్మదిన వేడుకలు



### హాజరైన మేయర్ సునీల్ రావు..

**గ్రామ దండోరా కరీంనగర్ టౌన్:** కరీంనగర్ తెలంగాణ చౌక్ లో జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా జాగృతి నాయకులతో కలిసి కేక్ చేసి. సీట్లు పంచుతూసంబరాలు చేశారు. కల్వకుంట్ల కవిత కి నగర మేయర్ యాదగిరి సునీల్ రావు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది.

# ఘనంగా అభయాంజనేయ స్వామి ఆలయం ప్రారంభోత్సవం

### ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ రేగా

**మణుగూరు,గ్రామ దండోరా:** నాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి సేవలు వెలకట్టలేనివని పినపాక శాసనసభ్యులు, తెలంగాణ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. సోమవారం టి కొత్తగూడెం లో నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదమూడు లక్షల వ్యయంతో నిర్మించిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయాన్ని విప్ రేగా ప్రారంబించారు. అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ విప్ రేగా కు అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సత్కరించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన




సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ రేగా కాంతారావు హాజరై మాట్లాడారు. నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయమని ఆయన అన్నారు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు తమ వంతుగా ట్రస్ట్ చైర్మన్ నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు కృషి చేస్తున్నారన్నారు. అకినేపల్లి మల్లారం, టి కొత్తగూడెం జంట గ్రామాల అభివృద్ధి కోసం రూపాయల ముప్పై లక్షల వ్యయంతో వైకుంఠధామం నిర్మాణం, పదమూడు లక్షల వ్యయంతో అభయాంజనేయ స్వామి ఆలయం నిర్మాణం, లక్ష రూపాయల వ్యయంతో శీతల శవపేటిక విరాళం మొదలగునవి అభినందించదగిన కార్యక్రమాలని రేగా అన్నారు. నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి రమణమ్మ దంపతులను ఎమ్మెల్యే రేగా సన్మానించారు . ఎంతోమందికి నిరుపేదలకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్నారని వారి సేవలను కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే రేగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, పినపాక జెడ్పిటిసి దాట్ల సుభద్ర దేవి వాసుబాబు , అశ్వాపురం జెడ్పిటిసి సూది రెడ్డి సులక్షణ గోపిరెడ్డి ,పినపాక ఆత్మ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, పినపాక సహకార సంఘం అధ్యక్షుడు ముదునూరి రవి శేఖర్ వర్మ, పినపాక ఎంపీపీ గుమ్మడి గాంధీ, సీనియర్ నాయకులు కోలేటి భవాని శంకర్, వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, ప్రముఖ వ్యాపారులు మైత్రి వెంకటరెడ్డి, బజాజ్ నరసింహారావు, గాదం శెట్టి సుబ్రహ్మణ్యం, పచ్చిపులుసు నరేష్, కన్నెగంటి దుర్గాప్రసాద్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ రాజమల్ల సుకుమార్, బీజేవైఎం నాయకుడు గాలి వేణు, పినపాక మండల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు , వేలమంది భక్తులు పాల్గొన్నారు.





## సీపీఐ పార్టీ మందమర్రి మండల సమితి అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం

**మంచిర్యాల,గ్రామ దండోరా న్యూస్:** సీపీఐ పార్టీ మందమర్రి మండల సమితి అధ్వర్యంలో సోమవారం క్యాతనపల్లి మున్సిపల్ లో డబుల్ బెడ్రూం ఇండ్ల సర్వే లో జరిగిన అవకతవలపై జిల్లా కలెక్టర్ బధావత్ సంతోష్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా రామకృష్ణాపూర్ సీపీఐ మందమర్రి పట్టణ కార్యదర్శి లు మిట్టపెల్లి శ్రీనివాస్, కమేర దుర్గ రాజు లు మట్లాడుతూ మందమర్రి క్యాతనపల్లి మున్సిపాలిట్లో నిర్వహించిన డబుల్ బెడ్రూం ఇండ్ల సర్వే లో జరిగిన అవకతవకల పై జిల్లా స్థాయి అధికారి చే విచారణ జరిపి మళ్లీ రీ సర్వే నిర్వహించి లబ్ది దారులకు న్యాయం చేయాలని కోరారు. గతం లో జరిగిన సర్వేలో నిజమైన అర్హులను అనర్హులుగా, అనర్హులను అర్హులుగా ప్రకటించడం వల్ల లబ్ధి దారులకు నష్టం జరిగిందని కలెక్టర్ కీ వివరించడం జరిగిందన్నారు. కలెక్టర్ స్పందించి జిల్లా స్థాయి అధికారి ద్వారా సర్వే నిర్వహించి లబ్ధి దారులకు న్యాయం జరిగే లా చూస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవి పోచన్న, మారపెల్లి రవి, కోడి వెంకటేశం, దుర్గం బాలకృష్ణ, కుర్ర అంజి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి జాతరకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### సామాజిక కార్యకర్త కర్నే రవి



**మణుగూరు,గ్రామ దండోరా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండిగుంట, మల్లెల మడుగు గ్రామ సరిహద్దుల్లో కొలువై ఉన్న శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం జాతర మహోత్సవం మరియు ధ్వజస్తంభం ప్రతిష్ట దిగ్విజయంగా పూర్తయింది. ఈ జాతర మహోత్సవంలో సామాజిక కార్యకర్త కర్నే రవికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేకంగా ఆలయ కార్యక్రమానికి ముందుకు వచ్చిన ధాతలకు శ్రీశ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఉంటాయని తెలిపారు. ఆలయ ఉత్సవంలో సహకరించిన మణుగూరు డీఎస్పీ గారికి, అశ్వాపురం పోలీస్ సిబ్బందికి, ఎంపీడీవో, డీఎంహెచ్వో, డిపిఓ, మొండి కుంట మల్లెలమడుగు గ్రామపంచాయతీ కార్యదర్శి పత్రికా సిబ్బందికి మొండి కుంట మల్లెలు మడుగు ప్రజలు అందరికీ రుణపడి ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. అంతటి మహోత్తర కార్యక్రమాన్ని పూర్తిచేసిన మల్లూరు నరసింహస్వామి ప్రధాన అర్చకులు రాఘవాచారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలా ప్రతి కార్యక్రమానికి తనకు కు సహకరిస్తారని కోరారు.

## హుస్నాబాద్ లో జరిగే బి ఆర్ ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపు





**గ్రామ దండోరా- కోహెడ:** ఈనెల 20వ తేదీన బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు హుస్నాబాద్ నియోజకవర్గ భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న సందర్భంగా కోహెడ మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్స్ లో మండల ముఖ్య నాయకుల సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని సభను విజయవంతం చేయడానికి గల పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆవుల మహేందర్,ఎంపీపీ కొక్కుల కీర్తి,జెడ్పిటిసి నాగరాజు శ్యామల, పాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు, వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి, సీనియర్ నాయకులు కొక్కుల సురేష్, నాగరాజు మధుసూదన్ రావు, మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మయ్య,జిల్లా రైతుబంధు కమిటీ సభ్యులు ఇప్పలపల్లి కృష్ణమూర్తి ,బీఆర్ఎస్ పార్టీ మండల యువత అధ్యక్షులు జాలిగాం శంకర్,ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కుమారస్వామి గౌడ్, మండల పరిధిలోని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు,రైతుబంధు అధ్యక్షులు, ఇతర మండల స్థాయి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# భారత్-ఆస్ట్రేలియా బంధం



దేశాల మధ్య బంధాలు బలపడటం, అవి కొత్త పుంతలు తొక్కటం, కూటమిగా కలిసి కదలాలను కోవటంవంటి పరిణామాలు మారుతున్న అంతర్జాతీయ స్థితిగతులకు అద్దం పడతాయి. ప్రస్తుతం మన దేశంలో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ ప్రధాని నరేంద్ర మోదీతో జరిపిన చర్చల సందర్భంగా రెండు దేశాల మధ్యా పలు ఒప్పందాలు కుదరటం ఆ కోణంలో కీలక పరిణామమనే చెప్పాలి. రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య ఏడాదికిపైగా సాగుతున్నలడాయి కారణంగా చైనాపై మునుపటంత దృష్టి కేంద్రీకరించటం లేదని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్న తరుణంలో గతవారం ఢిల్లీలో చతుర్భుజ కూటమి(క్వాడ్) విదేశాంగ మంత్రుల సదస్సు జరిగింది. అందులో మన విదేశాంగమంత్రి జైశంకర్‌తోపాటు అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్, జపాన్ విదేశాంగ మంత్రి హయాషీ యొషిమసా, ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి పెన్నీ వాంగ్‌లు పాల్గొన్నారు. దానికి కొనసాగింపుగానే ఆల్బనీస్ బుధవారం మన దేశం వచ్చారు. వచ్చేవారం జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా రాబోతున్నారు. ఈ సందడంతా సహజంగానే చైనాకు కంటగింపుగా ఉంటుంది. దక్షిణాసియాలో, హిందూ మహా సముద్ర ప్రాంతంలో తన ప్రాబల్యాన్ని పెంచు కోవటానికి ప్రయత్నించటం, బెల్ట్ అండ్ రోడ్ ఇన్షియేటివ్(బీఆర్ఐ) పేరిట మన వ్యూహాత్మక ప్రాంతాలను తాకేలా ప్రాజెక్టు రూపకల్పన చేయటం వగైరా పనులు చైనావైపు నుంచి ముమ్మర మయ్యాక మన దేశం క్వాడ్‌పై ఆసక్తి ప్రదర్శించటం మొదలుపెట్టింది.

వాస్తవాధీన రేఖ వద్ద చైనా గిల్లికజ్జాలు పెట్టుకునే రీతిలో వ్యవహరించటం కూడా మన దేశానికి ఆగ్రహం తెప్పించింది. మొదట పదహారేళ్లక్రితం క్వాడ్ ఏర్పాటు ప్రతిపాదన వచ్చినప్పుడు భారత్ పెద్దగా స్పందించలేదు. కేవలం చైనా వ్యతిరేకత ఒక్కటే క్వాడ్‌కు ప్రాతిపదిక కారాదని చెప్పింది. వాస్తవానికి చైనాతో మనకన్నా జపాన్‌కూ, ఆస్ట్రేలియాకూ సమస్యలు అధికం. దక్షిణ చైనా సముద్ర జలాల్లో జపాన్‌కూ, పశ్చిమ పసిఫిక్ ప్రాంతంలో ఆస్ట్రేలియాకూ చైనా తలనొప్పిగా మారింది. ఇక చైనాతో అమెరికాకు ఉన్న సమస్యలు సరేసరి. ప్రపంచ ఆధిపత్యం కోసం చైనా తనతో పోటీపడుతోందని, దీన్ని సకాలంలో కట్టడి చేయకపోతే తన పలుకుబడి తగ్గినా తగ్గొచ్చని అమెరికా ఎప్పటినుంచో భావిస్తోంది. అందు వల్లే దీర్ఘకాలంగా తనకు నమ్మదగ్గ మిత్రులుగా ఉన్న నాటో కూటమినీ, ఆస్ట్రేలియా, జపాన్‌లనూ అందుకు అనుగుణంగా అడుగులేయిస్తోంది. తాజాగా మలబార్ తీరంలో తమ ఆధ్వర్యంలో తొలి సారి క్వాడ్ దేశాల నావికా దళాల విన్యాసాలు నిర్వహించటంతోపాటు ఆస్ట్రేలియాలో జరపబోయే నావికాదళ విన్యాసాలకు భారత్‌ను ఆహ్వానిస్తున్నామని ఆల్బనీస్ ప్రకటించటం భద్రత, రక్షణ రంగాల్లో రెండు దేశాలమధ్యా పెరిగిన సహకారాన్ని సూచిస్తోంది.

ఇతరేతర రంగాలకు సైతం క్వాడ్ దేశాల సహకారం పెంపొందాలని రెండేళ్లక్రితం ఆన్‌లైన్ వేదికగా జరిగిన తొలి శిఖరాగ్ర సదస్సు నిర్ణయించింది. అటుపై అనేకానేక అంశాలపై క్వాడ్ దేశాల మధ్య ఒప్పందాలు కుదురుతున్నాయి. కరోనా వైరస్ వ్యాక్సిన్ ఉత్పత్తి, వాతావరణ మార్పులు, కీలక సాంకేతిక పరిజ్ఞానం బదలాయింపువంటి అంశాలపై పరస్పర అవగాహన ఏర్పడింది. ఆంథోనీ ఆల్బనీస్ పర్యటన దానికి కొనసాగింపే. నిరుడు రెండు దేశాలూ ఆర్థిక సహకార, వాణిజ్య ఒప్పందం (ఈసీటీఏ) కుదుర్చుకున్నాయి. అయితే అంతకు చాన్నాళ్లముందే... అంటే 2011లో మొదలై 2016 వరకూ చర్చలు సాగి అర్థంతరంగా నిలిచిపోయిన సమగ్ర ఆర్థిక సహకారం ఒప్పందం(సీఈసీఏ)పై మాత్రం కదలిక లేదు. రెండేళ్లనుంచీ మళ్లీ చర్చలు సాగుతున్నా ఇంతవరకూ అవి ఓ కొలిక్కి రాలేదు. కానీ ఆల్బనీస్ మాత్రం ఈ ఏడాదే ఆ ఒప్పందంపై సంతకాలవుతాయని ఘంటాపథంగా చెబుతున్నారు. దాని సంగతలావుంచి విద్యారంగంలో ఇరు దేశాలమధ్యా చాన్నాళ్లనుంచి తలెత్తిన సమస్యలు పరిష్కారం కావటం లక్షలాదిమంది విద్యార్థులకు ఊరట నిస్తుంది. నిరుడు మన దేశంనుంచి 7.7 లక్షలమంది విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఆస్ట్రే లియా, కెనడా, అమెరికా, బ్రిటన్ తదితర దేశాలకు వెళ్లారు.

అక్కడ లక్షలాది రూపాయలు వ్యయం చేసి చదువుకుని డిగ్రీలు, డిప్లొమోలు తెచ్చుకున్నా మన దేశంలో ఉద్యోగాలకు వాటిని పరిగణనలోకి తీసుకోవటం లేదు. ఈ సమస్య పరిష్కారానికి భారత్, ఆస్ట్రేలియాలు రెండూ తగిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకున్నాయి. రెండు దేశాల విశ్వవిద్యాలయాలూ తాము విద్యార్థులకు ప్రదానం చేసే పట్టాలను పరస్పరం గుర్తించాలన్న నిర్ణయం జరిగింది. వాతావరణం, సౌర శక్తి, హైడ్రోజన్ వంటి హరిత ఇంధనాల విషయంలో సహకారం మరింత పెంపొందాలని ఇరు దేశాలూ భావించాయి. ఇప్పటికే వ్యవసాయం, దుస్తులు, రైల్వే ఇంజిన్లు, టెలికాం పరికరాలు తదితరాలు మన దేశం నుంచి ఆస్ట్రేలియాకు ఎగుమతి అవుతుండగా, అక్కడి నుంచి మన పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాలూ, ఖనిజ ఉత్పత్తులు దిగుమతి అవు తున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ, ఆంథోనీ ఆల్బనీస్‌ల మధ్య జరిగిన చర్చల్లో ఖనిజాల ఎగు మతులు, దిగుమతులపై మరింత శ్రద్ధ పెట్టాలని నిర్ణయించటం ద్వైపాక్షిక వాణిజ్య విస్తరణకు తోడ్పడుతుంది. వచ్చే మే నెలలో ఆస్ట్రేలియాలో క్వాడ్ దేశాల శిఖరాగ్ర సమావేశం జరగబోతోంది. పరస్పర సహకారం, సమానత్వ ప్రాతిపదికన దౌత్య సంబంధాలు దేశాల చెలిమిని కొత్త పుంతలు తొక్కిస్తాయి. దేశాలమధ్య వైషమ్యాలు, ఘర్షణలు అంతిమంగా ఆ దేశాలు నష్టపోవటానికే దోహద పడతాయి. ఈ సంగతిని అందరూ గ్రహించినప్పుడే ప్రపంచ శాంతి సాధ్యమవుతుంది.

# సవాలుకు సిద్ధమవుదాం!

గ్రీష్మ ఋతువు ఇంకా మొదలుకానే లేదు. కానీ శిశిరంలోనే, ఇంకా చెప్పాలంటే ఫిబ్రవరిలోనే గ్రీష్మ తాపం మొదలైపోయింది. 1901 నుంచి గత 122 ఏళ్ళలో ఎన్నడూ లేనంతటి సగటు పగటి ఉష్ణో గ్రత (29.54 డిగ్రీలు) ఫిబ్రవరిలో నమోదైంది. నిరుడు మార్చి కూడా ఇలాగే భారత ఉపఖండమంతటా చంద్రనిప్పులు చెరిగింది. దీన్ని బట్టి ఇక ఈ వేసవి ఎలా ఉండనుందో ఇప్పటికే అర్థమైపోయింది. దేశంలో ఇటు వేసవిలో, అటు శీతకాలంలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. దేశంలో వాతావరణంపై అధ్యయనం చేసే 'సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ' (సీస్టెప్) ఈ సంగతి వెల్లడించింది. ఒక్కమాటలో వాతావరణ సంక్షోభం ఇక ఎప్పుడో నిజమయ్యే జోస్యం కానే కాదు. ఇప్పటికే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు, ఆకస్మిక వర్షాలతో తరచూ సంభవిస్తున్న సంఘటన. ఈ వేసవిలో భానుప్రతాపం తీవ్రంగా ఉండనుందన్న హెచ్చరికలతో, స్వయంగా ప్రధాని మోదీ రంగంలోకి దిగి, ఈ సోమవారం నిపుణులతో సమావేశం జరపడం గమనార్హం. గత రెండు దశాబ్దాల (2000 - 2019) డేటా చూస్తే, కనివిని ఎరుగని ఉష్ణోగ్రతలతో ప్రపంచ వ్యాప్తంగా ఏటా సగటున 50 లక్షల మంది మరణిస్తున్నారు. ఇది 2021 జూలైలో ప్రచురితమైన 'ది లాన్సెట్' అధ్యయనం తేల్చిన మాట. మన దేశంలోనే 7.4 లక్షల మంది చనిపోతున్నారు. దేశంలో వాతావరణ మార్పులతో దుర్మరణాలు 55 శాతం పెరిగాయి. ఇక, కేవలం 30 ఏళ్ళలో (1990 - 2019) వేసవిలో మన కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతలు 0.5 డిగ్రీల నుంచి 0.9 డిగ్రీల మేర పెరిగాయి.

దేశంలో నూటికి 54 జిల్లాల్లో చలికాలంలోనూ ఇదే స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరిగాయి. చర్మాన్ని చీల్చే ఎండతో వ్యవసాయం సహా వాతావరణ ఆధారిత రంగాలు ప్రభావితమై, జీవనోపాధి దెబ్బ తింటోంది. దాదాపు 167.2 బిలియన్ పని గంటలు నష్టం. తక్కువ వర్షపాతం, ఎక్కువ ఉష్ణోగ్రతలతో గోదుమల దిగుబడి 2020-21తో పోలిస్తే 2021-22లో దాదాపు 30 లక్షల టన్నులు పడిపోయింది. రానురానూ భూతాపోన్నతితో పాటు వడగాడ్పులు, పర్యవసానాలూ పెరుగుతాయని వాతావ రణ మార్పులపై అంతర్ ప్రభుత్వ సంఘం ఆరో అంచనా నివేదిక సారాంశం. ఈ నేపథ్యంలోనే ప్రకృతి వైపరీత్యాల ముప్పు తగ్గింపు జాతీయ వేదిక (ఎన్పీడీఆర్ఆర్) సైతం ఈసారి 'మారుతున్న వాతావరణానికి తగ్గట్టు స్థానిక సంసిద్ధత' అనే అంశాన్ని చేపట్టింది. రేపు శుక్రవారం జరిగే ఈ 3వ సదస్సును ప్రధానే ప్రారంభిస్తుండడం విశేషం. జోషీమఠ్ లో భూపాతాలు సహా పలు అంశాలపై చర్యల్ని ఇందులో చర్చించనున్నారు. ముంచుకొస్తున్న మార్పులపై ప్రభుత్వం దృష్టి పెట్టడం స్వాగత నీయం. వాతావరణ సవాలుపై చర్యలకు ప్రభుత్వనిధుల కేటాయింపు తగ్గిందన్న వార్తలే విషాదం. పసిఫిక్ మహాసముద్రంలో పవనాల సహజ మార్పు వల్ల ఈ ఏడాది ప్రపంచ ఉష్ణోగ్రతలు పెరిగి, వాతావరణ ధోరణుల్లో సంక్షోభం తప్పకపోవచ్చని శాస్త్రవేత్తల హెచ్చరిక. ఈ 2023లో ఉష్ణవాతావరణ ధోరణి అయిన ఎల్ నినో మళ్ళీ విరుచుకుపడే ప్రమాదం నూటికి తొంభై పాళ్ళుందట. అదే జరిగితే, ప్రపంచ సగటు ఉష్ణోగ్రతలు 1.5 డిగ్రీల మేర పెరుగుతాయి.

అంటే, ఈ శతాబ్దం చివరికి భూతాపోన్నతిని ఏ స్థాయికి నియంత్రించాలని ప్రపంచ నేతలు అంగీకరించారో ఆ చెలియలికట్టను ఇప్పుడే చేరుకుంటాం. దీనివల్ల 70 - 90 శాతం మేర పగడపు దిబ్బలు కనుమరుగై పోతాయట. ఇవన్నీ యావత్ ప్రపంచానికి, వ్యవసాయ ఆధారిత భారత్‌కు ప్రమాద ఘంటికలు. ఈ అత్యవసర పరిస్థితిని తట్టుకోవాలంటే 2030 కల్లా వర్ధమాన దేశాలు ఏటా 30 వేల కోట్ల డాలర్లు ఖర్చు చేయాలని ఐరాస అంచనా. ప్రపంచ జనాభాలో 12 శాతమే ఉన్నా, గ్రీన్ హౌస్ వాయువుల్లో 50 శాతానికి బాధ్యులైన ధనిక దేశాలు వర్ధమాన దేశాలకు అండగా నిలవాలి. మన వద్ద మార్చి, మే మధ్య ఉష్ణపవనాలకు తోడు మరో సమస్య రానుంది. వినియోగం బాగా పెరిగే వేసవిలో విద్యుత్ కొరత సహజం. గత అయిదేళ్ళలో దేశంలో సౌర విద్యుదుత్పత్తి 4 రెట్లు పెరిగింది గనక నడిచిపోయింది. అది పగటివేళ వరకు ఓకే. కొత్తగా థర్మల్, హైడ్రోపవర్ సామర్థ్యా లను పెంచుకోనందు వల్ల రాత్రి వేళల్లో కష్టం కానుంది. ఈ వేసవి రాత్రుళ్ళలో గిరాకీ, సరఫరాల మధ్య 1.7 శాతం లోటు రానుంది. ఒక్కమాటలో, ఈ వేసవిలో రాత్రిపూట దేశంలో కరెంట్ కష్టాలు తీవ్రం కానున్నాయి.

# అఫ్గాన్ విషాద సంగీతం

చేసిన పాపాలు శాపాలై వెంటాడతాయంటారు. అఫ్గానిస్తాన్‌లో రెండు దశాబ్దాలుగా తప్పు మీద తప్పు చేసుకుంటూ పోయిన అమెరికా అటువంటి స్థితినే ఎదుర్కొంటున్నది. ఆ దేశానికి అన్ని రకాలుగా తోడ్పడిన పాకిస్తాన్ వర్తమాన దుఃస్థితి చెప్పనవసరమే లేదు. అఫ్గాన్ నుంచి 2021 ఆగస్టు 15న అమెరికా సైన్యం కంగారుగా, బాధ్యతారహితంగా, పరమ అరాచకంగా వెనక్కొచ్చిన ఉదంతంపై బుధవారం అమెరికన్ కాంగ్రెస్ విదేశాంగ శాఖ కమిటీ ముందు పలువురు మాజీ సైనికాధికారులు, సైనికులు ఇచ్చిన వాంగ్మూలాలు అందరినీ దిగ్భ్రాంతిలో ముంచెత్తాయి. అదే రోజు మహిళా దినోత్సవం సందర్భంగా ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ మాట్లాడుతూ అఫ్గానిస్తాన్ మహిళలు ప్రపంచంలోనే అత్యంత దారుణమైన మానవ హక్కుల ఉల్లంఘనను చవిచూస్తున్నారని ప్రకటించారు. వెనకా ముందూ చూసుకోకుండా తాలిబన్‌లతో ఆదరా బాదరాగా ఒప్పందం కుదుర్చుకుని అక్కడినుంచి వెనుదిరిగిన అమెరికాయే ఈ పరిస్థితికి కూడా బాధ్యత వహించాల్సి వుంటుంది. నిష్క్రమణ రోజు కాబూల్‌లోని హమీద్ కర్జాయ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఒకదాని వెంబడి ఒకటి చోటుచేసుకున్న ఉదంతాలు ఎవరూ మరువలేరు. తాలిబన్‌ల పునఃప్రవేశం, అమెరికా సైన్యం నిష్క్రమణ ఖాయమని నిర్ధారించుకున్నాక వేలాదిమంది అఫ్గాన్ పౌరులు ఆ విమానాశ్ర యానికి తరలివచ్చారు. అలా దాదాపు లక్షా 24 వేలమంది విమానాశ్రయంలో తలదాచుకోగా అంతకు రెట్టింపుమంది అప్పటికే దాదాపు 40 శాతం భూభాగం సొంతం చేసుకున్న తాలిబన్‌ల పడగ నీడలో ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని తమ విముక్తి కోసం ఎదురుచూశారు.

నడిరోడ్లపై పడి గాపులు పడ్డారు. వీరంతా దాదాపు ఇరవైయ్యేళ్లుగా అమెరికా సైన్యానికి అండదండలందించి నవారే. వీరిలో అనేకమంది పౌరులపై తాలిబన్‌లు దౌర్జన్యాలకు దిగటం ప్రారంభించారు. నిలదీసినవారిలో కొందరినైతే అక్కడికక్కడే కాల్చిచంపారు. పరిస్థితిని చక్కదిద్దటానికీ, నిష్క్రమణ సాఫీగా సాగటానికీ తాలిబన్‌లతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్న సీనియర్ అధికారులు వీటిల్లో చాలా ఉదంతాలను చూసీచూడనట్టు వదిలేశారు. కొన్నింటిని లేవనెత్తినా 'అది మా ఆంతరంగిక సమస్య' అంటూ తాలిబన్‌లు బదులిచ్చినప్పుడు మౌనంగా ఉండిపోయారు. ఈలోగా భారీయెత్తున పేలుడు సంభవించి 200మంది అఫ్గాన్ పౌరులతోపాటు 13 మంది అమెరికన్ సైనికులు మరణించారు. అనేకులు వికలాంగులుగా మిగిలిపోయారు. సుశిక్షితమైన సైన్యం, అత్యాధునిక సాంకేతికత ఉండి, ప్రత్యర్థులతో సంప్రదింపులు జరిపేటపుడు అనుకున్నది సాధించేవరకూ పట్టుదలగా వ్యవహరిస్తుందని గుర్తింపు పొందిన అమెరికా అఫ్గాన్ చిట్టచివరి అధ్యాయంలో బేలగా మిగిలిపోయింది. యుద్ధకాలంలో సహకరించినవారిని చిట్టచివర నట్టేట ముంచుతుందన్న అపఖ్యాతి అమెరికాకు ఉన్నదనీ, అఫ్గాన్ పౌరుల విషయంలో అది మరోసారి రుజువైందనీ కమిటీ ముందు ఒక మాజీ సైనికాధికారి వాపోయిన తీరు ఆనాటి పరిస్థితులకు అద్దం పడుతుంది. ఆండ్రూస్ అనే మాజీ మెరైన్ ఒకరు 200 మంది దుర్మరణం పాలైన ఘటన గురించి చెప్పిన అంశాలు దిగ్భ్రాంతి కలిగిస్తాయి. మానవ బాంబులుగా అనుమానించిన ఇద్దరు జన సమూహంవైపు రావటం చూసిన ఆండ్రూస్, అతని సహచర సైనికుడు వారిపై చర్య తీసుకునేందుకు కమాండర్ అనుమతి కోరారట.

కానీ ఆయన నిరాకరించారు. మరికాస్సేపటికి మానవ బాంబులు తమను తాము పేల్చుకున్నారు. చిత్రమేమంటే ఆ తర్వాత మరో మూడు రోజులకు విమానాశ్రయానికి దగ్గర్లో ఒకరిని మానవబాంబుగా అను మానించి అమెరికా సైనికులు డ్రోన్ దాడి ద్వారా మట్టుబెట్టే ప్రయత్నం చేశారు. తీరా ఆ దాడిలో ఒక అఫ్గాన్ కుటుంబంలోని ముగ్గురు పెద్దలు, ఏడుగురు పిల్లలు మరణించారు. ఇలా తప్పు మీద తప్పు చేస్తూ పోయిన అమెరికా అఫ్గాన్ పౌరులకు మాత్రమే కాదు... తన సైనికులకు కూడా అన్యాయం చేసింది. ఆ యుద్ధంలో పాల్గొన్న అనేకమంది సైనికులు ప్రస్తుతం అనేక మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో అమెరికా పరువుప్రతిష్ఠలు కోల్పోయింది. దాదాపు 2,500 మంది సైనికులను పోగొట్టుకుని, 2 లక్షల కోట్ల డాలర్ల సొమ్ము వృథా వ్యయం చేసింది. కానీ అఫ్గాన్ దేశానికీ, పౌరులకూ కలిగిన నష్టం అపారం. అదిప్పుడు శిథిలాల గుట్టగా మారింది. ఆ దేశ పౌరుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. 80వ దశకంలో సోవియెట్ దురాక్రమణను ఎదుర్కొనే నెపంతో పాకిస్తాన్ ద్వారా అఫ్గాన్‌లో మతమౌఢ్యం పెంచి అల్ కాయిదా, తాలిబన్ వంటివి ఏర్పడటానికి దోహదపడింది అమెరికాయే. ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ వేదికల ద్వారా సంక్షోభాన్ని పరిష్కరించే ప్రయత్నం చేస్తే ఇంత చేటు ఉపద్రవం దాపురించేది కాదు.





## అర్హులకే ప్రభుత్వం కట్టి ఇస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలి

### అనర్హులను తొలగించేందుకు అధికారులకు ఎందుకింత నిర్లక్ష్యం

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్

### సిపిఐ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్ ఫిర్యాదు

**గ్రామ దండోరా, సిద్దిపేట జిల్లా బ్యూరో:** హుస్నాబాద్ పట్టణంలో ప్రభుత్వం కట్టి ఇస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్ల అనర్హులకు మంజూరి చేసి అస్సలైన అర్హులకు తీరని అన్యాయం చేసారని అనర్హులను జాబితా నుంచి తొలగించిన తర్వాతే రాష్ట్ర ఐటి,పురపాలక శాఖ మంత్రి కెటి రామారావు ప్రారంభించేందుకు రావాలని అందుకు జిల్లా పాలన అధికారులు కృషి చేసి అనర్హులను తొలగించి అర్హులైన వారికే డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయించేందుకు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ కలెక్టర్ ను కోరారు. అర్హులకే ప్రభుత్వం కట్టి ఇస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలొ సోమవారం నాడు కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి నికలిసిజిఫిర్యాదు చేశారు. అందుకు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి వెంటనే స్పందించి సత్వరమే అనర్హులను తోలగించి అర్హులైన పేదలకే తగు న్యాయం చేస్తామని అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజివరెడ్డి, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, బొయిని రమా,బొప్పనపల్లి మంజుల, గూడూరి రమాదేవి,ఇరుగు సంధ్య,కొంకట సుజాత,బొయిని రేణుక తో పాటు 50 మంది పైగా అర్హులైన పేదలు తదితరులు పాల్గొన్నారు.





## పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు


**రామకృష్ణాపూం,గామ దండోరా న్యూస్:** మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ స్థానిక సూపర్ బజార్లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో సోమవారం 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు కళా నృత్యాలు, ఆటపాటలతో పదవతరగ విద్యార్థినులకు వీడ్కోలు పలికారు. అనంతరం విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అదేవిధంగా ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛంతో వేదికపై ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు హాజరవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదువుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రేమ రాణి, వైస్ ప్రిన్సిపల్ సఫియా బేగం, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు రామిల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బీస శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్, కమిటీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయురాలు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.







## బీజేపీ హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు జేఎస్ఆర్ చలివేంద్రాలు ప్రారంభించారు

**గ్రామ దండోరా,హుస్నాబాద్:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ బీ జే పీ నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి వేసవి కాలన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రజల దాహార్తిని తీర్చేందుకు హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా, మల్లె చెట్టు చౌరస్తాలో జేఎస్ఆర్ చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. జేఎస్ఆర్ చలివేంద్రాలను బీజేపీ జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్, కార్యదర్శి మాచర్ల కుమార్ స్వామి, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ జనగామ వేణు గోపాల్ రావు, మండల అధ్యక్షులు చెక్కబండి విద్యాసాగర్ రెడ్డి,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తోట స్వరూప, పట్టణ ప్రధాన కార్యదర్శి తోట సమ్మయ్య, బొల్లి శ్రీనివాస్, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు బొప్పిశెట్టి భీమేశ్వర్, ప్రధాన కార్యదర్శి లకావత్ శారద రిబ్బన్ కట్ చేసి, ప్రారంభించారు. అనంతరం బాటసారులకు, ప్రజలకు వాటర్ అందజేశారు. వేసవి కాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండి, ప్రజలు, బాటసారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి దాహార్తిని తీర్చేందుకు జేఎస్ఆర్ చలివేంద్రాలు ఏర్పాటు చేశారని, జేఎస్ఆర్ చలివేంద్రాలను ప్రజలు, బాటసారులు, హామీలి కూలీలు, ప్రతి ఒక్కరూ, వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి సతీష్, పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్, బీజేవైయం మండల అధ్యక్షులు జాప శ్రావణ్ రెడ్డి, ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, బీజేవైయం పట్టణ అధికార ప్రతినిధి అశాడపు శ్రీనివాస్, కార్యదర్శి అబ్బిడి లింగారెడ్డి, బూత్ అధ్యక్షులు బొల్లి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.





## కబ్జాదారుల బరితెగింపులి

### దత్తాత్రేయ నగర్ కాలనీలో దారుణం.. కబ్జాకు తెరలేపిన అధికారపార్టీ కార్పొరేటర్ అనుచరులు

### లబోదిబోమంటున్న బాధితులు.. పలు వివాదాల్లో పరోక్షంగా కార్పొరేటర్ అరచకాలు

### సర్వే నంబర్ 57 లో కబ్జాకు తెరలేపిన కార్పొరేటర్ అనుచరులు

**ఆల్విన్ కాలనీ, (గ్రామ దండోరా):** ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీలోని సర్వే నంబర్ 57 లోని భూముల్లో పాగా వేస్తున్నారు స్థానిక కార్పొరేటర్. కార్పొరేటర్ అనుచరులు కబజాలకు పాల్పడుతూ.. లక్షల రూపాయలు దండుకుంటున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనుచరుల పేరుతో ఖాళీ స్థలం కనిపిస్తే చాలు మాకు పట్టాలున్నాయి, మేం చెప్పిందే వేదమంటూ.. అజమాయిషీ చేస్తునారు ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ అనుచరులు. ఈ కార్పొరేటర్ అనుచరుల ఆగడాలపై చర్యలు తీసుకోవాలని, బాదిత కుటుంబీకులు కోరుకుంటున్నారు.

## ప్రహరీగోడ నిర్మాణ పైసలు చెల్లించలేదు

**జగిత్యాల:** గ్రామంలో పాఠశల ప్రహరీగోడ నిర్మాణం చేసినా బిల్లులు చెల్లించలేదని బదిలీపై వెళ్లిన కలెక్టర్‌పై ప్రస్తుత కలెక్టర్‌కు ఓ వ్యక్తి ఫిర్యాదు చేశాడు. కొడిమ్యాల మండలం దమ్మయ్యపేట గ్రామ సర్పంచ్ తునికి నర్సయ్య .. గతంలో జగిత్యాల జిల్లా కలెక్టర్‌గా పని చేసిన, ప్రస్తుతం మహబూబ్ నగర్ కలెక్టర్‌గా పనిచేస్తున్న గుగులోతు రవి పై ప్రస్తుత కలెక్టర్ యాస్మిన్ భాషకు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. గతంలో జిల్లా కలెక్టర్ గా పని చేసిన గుగులోత్ రవి 'మన ఊరు మనబడి' కార్యక్రమంలో భాగంగా దమ్మయపేట గ్రామంలోని వడ్డరకాలనీలో ఉన్న ప్రైమరీ స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని తనకు సూచించారని ఫిర్యాదులో వివరించారు. 150 మీటర్ల పొడవు ఉన్న గోడ నిర్మాణాన్ని పూర్తి చేసిన వెంటనే డబ్బులు అందజేస్తామని కలెక్టర్ తనకు తెలిపాడని వివరించాడు. కానీ, పనులు పూర్తి చేసి మూడు నెలలు గడుస్తున్నా.. ఇప్పటి వరకు బిల్లులు రాలేదని, దయచేసి బిల్లులు మంజూరు చేయాలని ఫిర్యాదులో కోరాడు. గ్రామంలో అప్పులు చేసి గోడ నిర్మించామని, సరైన సమయంలో బిల్లులు రాకపోవడంతో తాము తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఒక గ్రామ సర్పంచ్ గత కలెక్టర్ పై ప్రస్తుత కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది.

## 22న తిరుమలలో ఉగాది ఆస్థానం

**తిరుమల:** శ్రీవారి ఆలయంలో మార్చి 22వ తేదీన ఉగాది ఆస్థానానం జరగనుంది. ఈ నేపథ్యంలో మార్చి 21న ఆలయ అధికారులు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాలకు ముందు మంగళవారం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఉదయం 6 నుండి 11 గంటల వరకు ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఆలయంలోని ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుభ్రం చేస్తారు. ఈ సమయంలో స్వామివారి మూల విరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి వేస్తారు. శుద్ధి పూర్తయిన తర్వాత నామకోపు, శ్రీ చూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 గంటల నుండి భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

## 70 లక్షల మందికి కంటి వెలుగు పరీక్షలు

**సిద్దిపేట:** కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్రంలో విజయవంతంగా కొనసాగుతున్నదని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీశ్ రావు తెలిపారు. 70 లక్షల మందికి కంటి వెలుగు పరీక్షలు ఇప్పటివరకు పూర్తి చేయడం జరిగింది. 32 లక్షల మంది పురుషులు కాగా, 38 లక్షల మంది మహిళలు కంటి పరీక్షలు చేయించుకున్నారని స్పష్టం చేశారు. మహిళల నుండి ఎక్కువ ఆదరణ వస్తున్నదన్నారు. గజ్వేల్ పట్టణంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని మంత్రి హరీశ్ రావు ఆకస్మికంగా సందర్శించారు. శిబిరానికి వచ్చిన మహిళలతో మాట్లాడి, అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. సేవలు బాగున్నాయని చెప్పడంతో మంత్రి హరీశ్ రావు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 12 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్ పంపిణీ చేయగా, ఎనిమిది లక్షల మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ పంపిణీ అవసరం అని గుర్తించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. కంటి వెలుగు ద్వారా 20 లక్షల మందికి కంటి సమస్యలు తొలగిపోయాయి. 4565 గ్రామ పంచాయతీల్లో, 1616 మునిస్పల్ వార్డుల్లో కంటి వెలుగు క్యాంపులు నిర్వహణ పూర్తి అయ్యింది. వంద రోజుల్లో అందరికీ పరీక్షలు చేసే లక్ష్యంతో పని చేస్తున్నాం. బాగా కృషి చేస్తున్న వైద్యారోగ్య, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల సిబ్బందికి హరీశ్‌రావు అభినందనలు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో అందరి కంటి సమస్యలకు పరిష్కారం చూపాలి. కంటి వెలుగు సద్వినియోగం చేసుకునేలా ప్రయత్నం చేయాలని మంత్రి సూచించారు.

## ఇండిగోలో నైజీరియన్‌కు గుండెపోటు

**న్యూఢిల్లీ:** గుండెపోటు మరణాలు ఇప్పుడు విమానంలోనూ మొదలయ్యాయి.. ఢిల్లీ నుంచి దోహా వెళుతున్న విమానంలో.. నైజీరియా దేశానికి చెందిన ఓ వ్యక్తి చనిపోవటం షాక్ కు గురి చేసింది. సోమవారం ఉదయం.. ఢిల్లీ నుంచి దోహా బయలుదేరిన ఇండిగో .. బయలుదేరిన 30 నిమిషాల్లోనే.. విమానంలోని 60 ఏళ్ల అబ్దుల్లా అనే ప్రయాణికుడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. విషయాన్ని గమనించిన హెయిర్ హోస్టర్స్.. సమాచారాన్ని పైలెట్స్ వివరించారు. పైలెట్లు మెడికల్ ఎమర్జెన్సీ కింద.. పాకిస్తాన్ లోని కరాచీలో విమానాన్ని అత్యవసరంగా దించారు. కరాచీలో దిగే సమయానికి మెడికల్ టీం రెడీగా ఉంది. అస్వస్థతకు గురైన వ్యక్తికి పరీక్షలు చేయగా అతను మరణించినట్లు ప్రకటించారు డాక్టర్లు. దీంతో ఆ వ్యక్తి మృతదేహంతో తిరిగి విమానం ఢిల్లీకి చేరుకుంది. అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విమాన ప్రయాణికులను మరో విమానంలో దోహా పంపించనట్లు ప్రకటించింది ఇండిగో యాజమాన్యం. షెడ్యూల్ ప్రకారం ఉదయం 11 గంటలకు దుబాయ్‌లో విమానం ల్యాండ్ కావాల్సి ఉంది. విమానంలోని ప్రయాణికుడు గుండెపోటుతో చనిపోవటంతో.. ప్రయాణికులు తిరిగి ఢిల్లీకి చేరుకున్నారు. విమానంలో ప్రయాణికుడి మరణంపై ఎయిర్ పోర్ట్ అథారిటీ విచారం వ్యక్తం చేసింది. సరైన సమయంలో చికిత్సకు ఏర్పాట్లు చేసినాఫలితం లేదని.. అతని కుటుంబానికి తీరని లోటను స్పష్టం చేసింది. మిగతా ప్రయాణికుల విషయంలో తగిన ఏర్పాట్లు చేస్తున్నామని.. ఇది అనుకోని ఘటన అని వివరించింది ఇండిగో..

## నిర్మల్‌లో కవిత జన్మదిన వేడుకలు

**నిర్మల్:** తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను నిర్మల్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ముఖ్యతిధిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈడీ విచారణను ఎదుర్కొంటున్న కవితకు సంఘీభావం తెలిపారు. బీజేపీ వైఫల్యాలను బలంగా ఎండగడుతున్నందుకే మహిళా అని కూడా చూడ కుండా కక్ష కట్టారని, ప్రణాళికా బద్ధంగా కవితను చేసి, అప్రతిష్టపాలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. దర్యాప్తు సంస్థలపై గౌరవంతోనే కవిత ఈడీ విచారణకు హాజరయ్యారని, విచారణకు పూర్తిగా సహకరిస్తున్నారని చెప్పారు. ధైర్యంగా పోరాటం చేస్తున్న కవితను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. తెలంగాణ సమాజం మీ వెంటే ఉందని అధైర్యపడవద్దని సూచించారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి

### కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలి

### కాళేశ్వరం అవినీతిసా నేడు ఢిల్లీలో షర్మిల ర్యాలీ



**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని, దీనిపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేయాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల డిమాండ్ చేశారు. 2జీ స్పెక్ట్రమ్, కోల్ స్కాం కంటే కాళేశ్వరం నిర్మాణం పెద్ద స్కామ్ అని ఆరోపించారు. కాళేశ్వరంపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ.. 14వ తేదీ మంగళవారం ఉదయం ఢిల్లీలోని జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వరకూ ర్యాలీగా వెళ్లాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నిర్ణయించిందని షర్మిల చెప్పారు. అనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి రూ.38 వేల 500 కోట్ల వ్యయంతో అంబేద్కర్ ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టును రూపొందించారని, దీని ద్వారా 16 లక్షల 40 వేల ఎకరాలకు నీళ్లు అందించాలని ప్లాన్ చేశారని వైఎస్ షర్మిల చెప్పారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత రీ డిజైనింగ్ పేరుతో ఒక లక్షా 20 వేల కోట్ల రూపాయలను ప్రాజెక్టుపై ఖర్చు పెట్టి ... కేవలం 18 లక్షల 25 వేల 700 ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇచ్చేలా నిర్మాణం చేశారని ఆరోపించారు. కాళేశ్వరం నిర్మాణం అట్టర్ ఫ్లాప్ అయిన ప్రాజెక్టు అని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టును కమీషన్ల కోసమే కట్టారని వైఎస్ షర్మిల ఆరోపించారు. ఇది అవసరం లేని ప్రాజెక్టన్నారు. ప్రాజెక్టు నిర్మాణంపై ముఖ్యమంత్రి హోదాలో ఉన్న కేసీఆర్ పచ్చి అబద్దాలు చెబుతున్నారని ఆరోపించారు. రీ డిజైనింగ్ పేరుతో ప్రాజెక్టు ఖర్చును మూడింతలు పెంచారని ఆందోళన వ్యక్తం చేశారు. 'కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి లేదంటారా..? విచారణ జరగవద్దంటారా..? కనీసం క్వాలిటీ అయినా ఉందా..?' అని ప్రశ్నించారు. గతంలో గోదావరి నదికి ఎంత పెద్ద వరద వచ్చినా స్థానిక రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కావని, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం వల్ల బ్యాక్ వాటర్ తో రైతుల పంటలు ముప్పునకు గురవుతున్నాయని వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. బ్యాక్ వాటర్ తో నష్టపోయిన ఏ ఒక్కరైతుకు అయినా నష్టపరిహారం చెల్లించారా...? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో చేపట్టిన 80 శాతం ప్రాజెక్టులను ఒకే ఒక కాంట్రాక్టర్ కు ఇవ్వడంలో ఉన్న ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. దీనిపై ప్రతిపక్షాలు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటైనా సీఎం కేసీఆర్ నెరవేర్చారా.. అని మండిపడ్డారు. తాను రాష్ట్ర ప్రజల కోసమే పోరాటం చేస్తున్నానని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. మార్చి 14న తాము తలపెట్టిన ర్యాలీకి తెలంగాణ ఎంపీలు మద్దతు తెలపాలని వైఎస్ షర్మిల కోరారు. మరోవైపు.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కవితకు మంత్రులు, ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎలా మద్దతు తెలుపుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో ప్రతిపక్షాలకు గొంతు విప్పే అవకాశం లేకుండా పోయిందన్నారు. తనను రాష్ట్ర ప్రభుత్వం పాదయాత్ర చేసుకోనివ్వడం లేదన్నారు. పాదయాత్ర చేయకుండా చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.

# పార్లమెంటు దృష్టిని మరల్చే కుట్ర

### అధికార పార్టీ తీరుపై ఖర్గే మండిపాటు

### దర్యాప్తు సంస్థల దుర్వినియోగంపై బిఆర్ఎస్ ఆగ్రహం

### పార్లమెంట్ ముందు బిఆర్ఎస్, ఆప్‌ల ఆందోళన




**న్యూఢిల్లీ:** పార్లమెంటులో అదానీ కుంభకోణం నుండి దృష్టి మరల్చేందుకు మోడీ ప్రభుత్వం యత్నిస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ధ్వజమెత్తారు. పార్లమెంట్ రెండో విడత బ్జడెట్ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభం కాగానే... రాహుల్ అంశం తీసుకుని రావడం సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేసే, నాశనం చేసే మోడీ ప్రభుత్వం ఇప్పుడు కాపాడాలంటూ మాట్లాడుతున్నారని మల్లికార్జున్ ఖర్గే ఎద్దేవా చేశారు. అదానీ కుంభకోణంపై విచారణకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)ని నియమించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తూనే ఉంటుందని ఖర్గే అన్నారు. ఆప్, బిఆర్ఎస్‌లు కాంగ్రెస్‌కు మద్దతునిచ్చాయి. దర్యాప్తు సంస్థల దుర్వినియోగానికి వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగుతాయని బిఆర్ఎస్ పేర్కొంది. అయితే తృణమూల్ కాంగ్రెస్ మాత్రం కాంగ్రెస్‌కు దూరంగా ఉంది. ఇదిలావుంటే కేంద్ర ప్రభుత్వ వైఖరిపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే మరోసారి ఆగ్రహం వ్యక్తంచేశారు. మోదీ పాలనలో న్యాయశాస్త్ర నియమాలను తుంగలో తొక్కారని, ప్రజాస్వామ్యం కూనీ అవుతున్నదని ఆయన మండిపడ్డారు. అదానీ అంశంపై విపక్షాల ఆందోళనలతో ఉభయసభలు మధ్యాహ్నానికి వాయిదా పడిన అనంతరం ఖర్గే పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. మోదీ ప్రభుత్వం దేశాన్ని నియంతృత్వ ధోరణితో నడిపిస్తున్నదని, పైగా ప్రభుత్వ పెద్దలు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటారని ఖర్గే ఎద్దేవా చేశారు. గౌతమ్ అదానీ స్టాక్స్ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ కోసం తాము డిమాండ్ చేస్తున్నామని, అయితే తాము ఆ అంశాన్ని లేవనెత్తినప్పుడల్లా మైకులు కట్ చేస్తున్నారని, దాంతో గందరగోళం నెలకొనడం సభను వాయిదా వేయడం జరుగుతున్నదని ఆయన ఆరోపించారు. మరోవైపు దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తుందంటూ బీఆర్ఎస్, ఆప్ ఎంపీలు పార్లమెంట్ భవనం ఎదుట ఆందోళన చేపట్టారు. కేంద్రం దాదాగిరి చెల్లదంటూ ఎంపీలు స్లోగన్లు వినిపించారు. ఆదానీపై హిండెన్ బర్గ్ ఇచ్చిన నివేదికపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లోక్ సభ, రాజ్యసభలో నిరసన తెలుపుతామన్నారు. పార్లమెంట్ లోఅనుసరించాల్సిన వ్యూహంపై 16 ప్రతిపక్ష పార్టీలు ప్రత్యేకంగా సమావేశం కాగా బీఆర్ఎస్ మాత్రం హాజరుకాలేదు. మరోవైపు పార్లమెంట్ రెండో విడత సమావేశాలు మొదలయ్యాయి. ఏప్రిల్ ఆరుతో పార్లమెంట్ బ్జడెట్ సమావేశాలు ముగియనున్నాయి. బీఆర్ఎస్ ఎంపీల ఆందోళనలతో పార్లమెంట్ దద్దరలిల్లింది. ఈడీ, సీబీఐలను కేంద్రం దుర్వినియోగం చేస్తున్నట్లు బీఆర్ఎస్ ఎంపీలో లోక్‌సభలో ఆందోళనకు దిగారు. ఈ అంశంపై చర్చ చేపట్టాలని వాయిదా తీర్మానం ఇచ్చారు. కేంద్రం తీరును నిరసిస్తూ విపక్షాలు నినాదాలు చేశాయి. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో లోక్‌సభను స్పీకర్ బిర్లా మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా వేశారు. పార్లమెంట్ విగ్రహం ముందు కూడా విపక్షాలు ధర్నా చేపట్టాయి.



## ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాలు

### రాహుల్ వ్యాఖ్యలపై క్షమాపణలకు రాజ్‌నాథ్ డిమాండ్

### ఉభయ సభల్లో గందరగోళంతో వాయిదా

**న్యూఢిల్లీ:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో సెషన్ సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఉభయ సభల్లో తొలిరోజే ఆదానీ, దర్యాప్తు సంస్థల తీరుపై సభ్యులు ఆందోళనకు దిగారు. దీంతో ఉభయ సభలు మధ్యాహ్నం వరకు వాయిదా పడ్డాయి. పార్లమెంట్ రెండో విడత బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభమయ్యాయి. లండన్‌లో భారత ప్రజాస్వామ్యంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పార్లమెంట్ ఖండించాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు. రాహుల్‌గాంధీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. భారత్‌లో ప్రజాస్వామ్యం దాడికి గురవుతోందం టూ లండన్‌లో రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. బిజెపి రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని సిబిఐ, ఇడి వంటి కేంద్ర దర్యాప్తు సంస్థల ద్వారా చేయిస్తున్న దాడులు, అదానీ అక్రమాలు, ప్రజలు ఎదుర్కొంటున్న అధిక ధరలు, నిరుద్యోగం, ఉపాధి వంటి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రతిపక్షాలు సిద్ధం అయ్యాయి. ఈ సమావేశాలు ఏప్రిల్ 6 వరకు జరగనున్నాయి. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఆయన క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఈ సభలో సభ్యుడైన రాహుల్‌గాంధీ లండన్‌లో భారత్‌ను అవమానించారని, ఆయన వ్యాఖ్యలను సభలోని సభ్యులందరూ ఖండించాలని, దేశ ప్రజలకు రాహుల్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నానని రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో పేర్కొన్నారు. విదేశీ గడ్డపై భారత ప్రజాస్వామ్యాన్ని ఓ సీనియర్ నేత అవమానించడం సిగ్గు చేటని రాజ్యసభలో కేంద్ర మంత్రి పీయూష్‌గోయల్ పేర్కొన్నారు. దీంతో కాంగ్రెస్ సభ్యుల నిరసనల మధ్య లోక్‌సభ వాయిదా పడింది.

## ఫర్నీచర్ గోదాంలో మంటలు

**ముంబై:** మహారాష్ట్ర రాజధాని ముంబైలోని జోగేశ్వరి వెస్ట్ ఏరియాలో సోమవారం ఉదయం ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. ఓ ఫర్నీచర్ గోదాంలో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా ప్రాంతానికి చేరుకుని ఎనిమిద్ది ÷రిరజన్‌లతో మంటలను ఆర్పుతున్నారు. అయితే, గోదాంలో కేవలం ఫర్నీచర్ మాత్రమే ఉన్నదా.. సిబ్బంది ఎవరైనా ఉన్నారా అనే వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, ఆ అగ్నిప్రమాదానికి సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు.

# కంటెయినర్‌ను ఢీకొన్న కారు

### ప్రమాదంలో నలుగురు దుర్మరణం

**నిజామాబాద్:** జిల్లాలోని ఇందల్వాయి మండలం చంద్రయన్‌పల్లి తండా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సోమవారం ఉదయం చంద్రయన్‌పల్లి తండా మలుపు వద్ద జాతీయ రహదారి 44పై వేగంగా దూసుకొచ్చిన కారు ముందు వెళ్లున్న కంటైనర్‌ను ఢీకొట్టింది. దీంతో కారులో ప్రమాయణి స్తున్న నలుగురు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులను నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం కందలివాడి గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. ÷ూరంతా హైదరాబాద్ నుంచి స్వస్థలానికి వస్తుండగా ప్రమాదం జరిగిందని చెప్పారు. కారు మితిమీరిన వేగంతో ఉండడంతోనే ప్రమాదం జరిగిందని వెల్లడించారు. మృతదేహాలను నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో సీబీఐకి చుక్కెదురు

### విచరాణలో ఉన్నందున స్టేటస్‌కో విధించిన సుప్రీం

### తదుపరి విఆరణ జూలై 31కి వాయిదా వేస్తూ తీర్పు

**న్యూఢిల్లీ:** ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో సీబీఐకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. సీబీఐ విచారణపై సుప్రీంకోర్టు స్టేటస్ కో విధించింది. తదుపరి విచారణ తేదీ వరకు స్టేటస్‌కో కొనసాగు తుందని జస్టిస్ సంజీవ్ కన్నా, జస్టిస్ సుందరేశ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. ఎలాంటి పేపర్లు, డాక్యుమెంట్స్ సీబీఐకి ఇవ్వొద్దని ఉన్నతన్యాయస్థానం తెలిపింది. ఇప్పుడు విచారణ కొనసాగించ వద్దని... చాలా స్పష్టంగా తెలియజేస్తున్నట్లు పేర్కొంది. విషయం తమ వద్ద ఉన్నప్పుడు విచారణ కొనసాగించవద్దన్న సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. లేకుంటే తాము మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వవలసి ఉంటుందని హెచ్చరించింది. సుప్రీంకోర్టుకు వేసవి సెలవుల తర్వాత విచారణ చేపట్టనున్నట్లు ధర్మాసనం తెలిపింది. జులై 31 నుంచి ప్రారంభమయ్యే వారంలో మిస్ లేనియస్ పిటిషన్ కింద విచారణ జరుపుతామని పేర్కొంది. అప్పటివరకు యధాతథ స్థితి కొనసాగుతుందని స్పష్టం చేసింది. కేసు దర్యాప్తు సీబీఐకి అప్పజెప్పారా అని తెలంగాణ న్యాయవాదులను ప్రశించగా.. లేదని చెప్పిన న్యాయవాదులు తెలిపారు. ఈ కేసులో ప్రధానంగా రెండు విషయాలపై విచారణ చేపట్టనున్నట్లు ధర్మాసనం పేర్కొంది. కేసు మెరిట్స్, హైకోర్టులోనే అప్పీల్‌కు వెళ్లడం.. ఈ రెండు అంశాలపై వాదనలు వింటామని తెలిపింది. అప్పటివరకు కేసు దర్యాప్తులో యధాతథ స్థితి కొనసాగుతుందని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టులో విచారణ పెండింగ్‌లో ఉండగా దర్యాప్తు జరపకూడదన్నది ప్రాథమిక సూత్రమని న్యాయమూర్తి ఖన్నా తెలిపారు. మిస్‌లీనియస్ పిటిషన్లు లేని రోజు విచారణ చేపడతామని వెల్లడించింది. మెరిట్స్ ఆధారంగా ఈ అప్పీల్ విచారణార్హమా కాదా అన్నది ముందు తేల్చాలని పేర్కొంది. ఇందుకు చాలా సమయం పడుతుందని.. అందుకే కేసును జులైకి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. ఇప్పటి వరకు కేసు విచారణ సీబీఐకి బదిలీ అవ్వలేదని బీజేపీ తరఫు న్యాయవాది తెలిపారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీకి ఎన్నిసార్లు లేఖ రాసినా స్పందన లేదని కోర్టుకు చెప్పారు. అయితే సీబీఐ విచారణపై 'స్టే' ఇవ్వాలని ప్రభుత్వం తరఫు న్యాయవాది దుష్యంత్ దవే కోరారు. అయితే స్టే ఇవ్వడానికి నిరాకరించిన సుప్రీంకోర్టు.. తదుపరి విచారణ తేదీ వరకు స్టేటస్ కో కొనసాగుతుందని స్పష్టం చేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కేసుపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. సీబీఐ దర్యాప్తు లేకుండా స్టే ఇవ్వాలన్న రాష్ట్ర ప్రభుత్వం తరఫు అడ్వకేట్ దుష్యంత్ దవే నిర్ణయాన్ని కోర్టు తోసిపుచ్చింది. జూలై 31 వరకు దర్యాప్తుపై స్టే కొనసాగించాలని కోర్టు నిర్ణయించింది. ప్రస్తుతం కేసు కోర్టు పరిధిలో ఉన్నందున దర్యాప్తుపై స్టే విధించాలని సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. అప్పటి వరకు దర్యాప్తు వివరాలను సీబీఐకి సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. తదుపరి విచారణను జూలై31కి వాయిదా వేస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే సీబీఐ విచారణపై రాష్ట్ర ప్రభుత్వం పలు సార్లు స్టే అడగగా.. సుప్రీం ఆ నిర్ణయాన్ని తిరస్కరించింది. తాజాగా కోర్టు ఇచ్చిన స్టేటస్ కోతో సీబీఐ విచారణ ప్రస్తుతానికి వాయిదా పడినట్టే తెలుస్తోంది. అంతకుముందు హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.



# తెలుగోడి సత్తా చాటిన

# ఆస్కా...ఆర్ ఆర్ ఆర్







ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూసిన 'ఆస్కార్' అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో జరిగిన ఈ వేడుకల్లో 'ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్' చిత్రం ఏకంగా ఏడు అవార్డులను అందుకుని విజయకేతనం ఎగురవేసింది. ఉత్తమ దర్శకుడు, ఉత్తమ చిత్రం, ఉత్తమ నటి అవార్డులు ఆ చిత్రానికే వరించాయి. మరోవైపు, మన దేశం నుంచి నామినేట్ అయిన 'ఆర్‌ఆర్‌ఆర్' ఉత్తమ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో 'నాటు నాటు'పాటకు ఆస్కార్ దక్కింది. ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్ విభాగం నుంచి 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' అవార్డును సొంతం చేసుకుంది. భారతీయ సినీ చరిత్రలో ఇదొక మరపురాని ఘట్టం.. సువర్ణాక్షరాలతో లిఖించదగిన పర్వం.. ఇండియన్ సినిమాకు ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిపోయిన 'ఆస్కార్' అవార్డును 'ఆర్‌ఆర్‌ఆర్' ఆర్ ఆర్ ఆర్ సాకారం చేసింది. అవార్డుల కుంభస్థలాన్ని బద్దలు కొడుతూ 'నాటు నాటు...' బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో ఉత్తమ పాటగా అవార్డును సొంతం చేసుకుంది. లాస్ ఏంజిల్స్ వేదికగా 95వ ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం అట్టహాసంగా జరిగింది. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో పోటీ పడిన 'అప్లాజ్' (టెల్ ఇట్ లైక్ ఏ ఉమెన్), 'లిఫ్ట్ మి అప్' (బ్లాక్ పాంథర్: వకాండా ఫెరవర్), దిస్ ఈజ్ ఎ లైఫ్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్', 'హోల్డ్ మై హ్యాండ్' (టాప్‌గన్ మావెరిక్) పాటలను వెనక్కి నెట్టి 'నాటు నాటు..'కు ఆస్కార్ దక్కించుకుంది.








"విశ్వ సినీ యవనికపై తెలుగు సినిమా సత్తా చాటింది. ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డు గెలుచుకోవడం తెలుగువారికి గర్వకారణం. 'నాటు నాటు' పాట తెలంగాణ సంస్కృతి.. తెలుగు ప్రజల అభిరుచికి నిదర్శం. తెలుగు మట్టి వాసనలను వెలుగులోకి తీసుకువచ్చిన చంద్రబోస్, సంగీత దర్శకుడు కీరవాణి, చిత్ర దర్శకుడు రాజమౌళి, నటీనటులందరికీ అభినందనలు"

– కేసీఆర్



"భారతీయ జెండా రెపరెపలాడుతోంది!! తెలుగు పాట అవార్డు అందుకోవడం పట్ల ఎంతో గర్విస్తున్నా. అంతర్జాతీయ వేదికపై మన జానపదం ఇంతటి గుర్తింపు సొంతం చేసుకోవడం సంతోషంగా ఉంది. 'ఆర్‌ఆర్‌ఆర్' టీమ్‌కు నా అభినందనలు"

– జగన్



"అకాడమీ అవార్డుల ప్రదానోత్సవంలో ఉత్తమ ఒరిజినల్ సాంగ్‌గా అవార్డును దక్కించుకుని 'నాటు నాటు' ఖ్యాతి గడించింది. భారతీయ చిత్రానికి గర్వించే క్షణాలు ఇవి. రాజమౌళి, కీరవాణి, ఎన్టీఆర్, రామ్‌చరణ్, కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్, ప్రేమ్ రక్షిత్‌లకు కంగ్రాట్స్"

– చంద్రబాబు నాయుడు



"నాటు నాటు' ప్రపంచ ఖ్యాతి సొంతం చేసుకుంది!! ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో అవార్డును దక్కించుకున్న 'ఆర్‌ఆర్‌ఆర్' టీమ్ సభ్యులందరికీ నా హృదయ పూర్వక అభినందనలు. 'ఆస్కార్' అనేది ఇప్పటివరకూ భారత్‌కు ఒక కలగా ఉండేది. కానీ, రాజమౌళి విజన్, ధైర్యం, నమ్మకం మనకు అవార్డు వచ్చేలా చేసింది. కోట్లాది భారతీయుల హృదయాలు గర్వం, సంతోషంతో నిండిన క్షణాలివి"

– చిరంజీవి



"భారతీయులందరూ గర్వపడేలా ఆస్కార్ పురస్కారాన్ని అందుకున్న 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్ర సంగీత దర్శకులు కీరవాణి, గీత రచయిత చంద్రబోస్‌కు హృదయపూర్వక అభినందనలు. ఈ వార్త విని ఎంతో సంతోషించాను. ఆస్కార్ 'బెస్ట్ ఒరిజినల్ సాంగ్'గా నిలిచిన 'నాటు నాటు' ప్రపంచం నలువైపులా ప్రతి ఒక్కరితో డ్యాన్స్ చేయించింది. ప్రతిష్ఠాత్మక స్టేజ్‌పై పాటను ఆలపించడం.. అవార్డును అందుకోవడంతో భారతీయ సినిమా ఖ్యాతి మరోస్థాయికి చేరింది. ఇంతటి ఘనత సొంతమయ్యేలా చేసిన దర్శకుడు రాజమౌళి, నటులు రామ్‌చరణ్, ఎన్టీఆర్, గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ, కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్, నిర్మాత డీవీవీ దానయ్య ఇతర బృందానికి నా అభినందనలు"

– పవన్‌కల్యాణ్



"వావ్!! భారతదేశం గర్వించే చరిత్రాత్మక క్షణాలివి. అందరి నమ్మకాలను నిజం చేస్తూ ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో 'నాటు నాటు' ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఇంతటి గొప్ప పురస్కారాన్ని అందుకున్న 'ఆర్‌ఆర్‌ఆర్' టీమ్ మొత్తానికి నా అభినందనలు"

– లోకేశ్



ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డుని గెలుపొందిన 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రబృందానికి నా హృదయపూర్వక అభినందనలు. 'ఆర్‌ఆర్‌ఆర్'లోని 'నాటు నాటు' పాట బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో ఉత్తమ పాటగా ఆస్కార్‌ను సొంతం చేసుకోవడం భారతీయ సినీ చరిత్రలో అపూర్వ ఘట్టం. తెలుగు జాతితోపాటు దేశం గర్వించదగిన విజయమిది. స్వరకర్త కీరవాణి, గీత రచయిత చంద్రబోస్, 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రబృందానికి శుభాకాంక్షలు. అలాగే బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్‌గా ఆస్కార్‌ను అందుకున్న 'ది ఎలిఫెంట్ విస్పరర్స్'టీమ్‌కు నా అభినందనలు"

– బాలకృష్ణ

"చరిత్ర సృష్టించాం. భారతీయలందరికీ ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు"

– రవితేజ

### 95వ ఆస్కార్ అవార్డు విజేతల జాబితా ఇదే!

**ఉత్తమ చిత్రం:** ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్
**ఉత్తమ దర్శకుడు:** డానియెల్ క్వాన్, డానియెల్ షైనెర్ట్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్)
**ఉత్తమ నటుడు:** బ్రెండన్ ఫ్రాసెర్ (ది వేల్)
**ఉత్తమ నటి:** మిషెల్ యో (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్)
**ఉత్తమ ఒరిజినల్ సాంగ్:** నాటు నాటు (ఆర్‌ఆర్‌ఆర్)
**ఉత్తమ సహాయ నటుడు:** కి హుయ్ క్వాన్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్)
**ఉత్తమ సహాయ నటి:** జామీ లీ కర్టిస్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్)
**బెస్ట్ కాస్ట్యూమ్ డిజైన్:** రూథ్ కార్టర్ (బ్లాక్ పాంథర్: వకండా ఫరెవర్)
**ఉత్తమ స్క్రీన్‌ప్లే:** డానియెల్ క్వాన్, డానియెల్ స్కీనెర్ట్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్)
**ఉత్తమ సినిమాటోగ్రఫీ:** జేమ్స్‌ఫ్రెండ్ (ఆల్ క్వైట్ ఆన్‌ది వెస్టన్ ఫ్రంట్)
**ఉత్తమ ఎడిటర్:** పాల్ రోజర్స్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్)
**ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్:** ఆల్ క్వైట్ ఆన్ ది వెస్టన్ ఫ్రంట్ (జర్మనీ)
**డాక్యుమెంటరీ ఫీచర్ ఫిల్మ్:** అలెక్సీ నవానీ
**బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్:** ఎలిఫెంట్ విస్పరర్స్
**బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్:** క్రిస్టియన్ ఎం గోల్డ్ బెక్ ( ఆల్ క్వైట్ ఆన్ ది వెస్టన్ ఫ్రంట్)
**బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్:** అవతార్ 2 (అవతార్: ది వే ఆఫ్ వాటర్)
**బెస్ట్ సౌండ్:** టాప్‌గన్: మావెరిక్
**బెస్ట్ మేకప్ అండ్ హెయిర్ స్టైల్:** ది వేల్
**బెస్ట్ యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్:** పినాషియో
**లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్:** ఏన్ ఐరిష్ గుడ్‌బై
**యానిమేటెడ్ షార్ట్ ఫిల్మ్:** ద బాయ్, ద మోల్, ద ఫాక్స్, అండ్ ది హార్స్
**ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే:** షెరా పాల్లే (ఉమెన్ టాకింగ్)

Printed Published and Owner by KURAKULA NARSIMHA RAO Pablished at MIG 62/2,3 Rd Phase,Beside Ramya Ground,KPHB Colony,Kukatpally Medchal Malkajigiri Hyderabad Telangana State 5000072. www.gramadandora.com ph: 9493531417.